ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 17, ఆగస్టు 2024 16 పేజీలు





# నేడు వైద్య సేవలు బంద్

ఖమ్మంలో నేడు వైద్యుల నిరసన ప్రదర్శన

9వ పేజీలో...



## ఆలయ భూముల రక్షణలో

# అస్త్రసన్యాసం

పోలవరం ముంపు ఓ వైపు ముంచు కొస్తోంది. రాష్ట్ర విభజనతో రామాలయ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. రామయ్యకంటూ మిగిలిన కొద్ది భూమిని కాపాడుకోవడంలో కూడా అధికార యంత్రాంగం అస్త్రసన్యాసం చేసినట్లుగా వ్యవహరిస్తోంది. రాములోరి భూములు ఆ రాముడే కాపాడుకోవాలన్న రీతిలో మిగిలిన శాఖలన్నీ మీనమేషాలు లెక్కిస్తున్నాయి. ఫలితంగా ఆలయ భూములను కాపాడుకోవడంలో దేవస్థానం ఒంటరి పోరు చేయాల్సిన పరిస్థితి దాపురిస్తోంది. ఆక్రమణ దారులు ఆయల సిబ్బందిపై భౌతిక దాడుల వరకూ వెళుతుండటం సర్కారుకు సైతం తలవంపులుగా మారింది. ఆలయ భూముల్లో ఇళ్ల నిర్మాణాన్ని అడ్డుకునే క్రమంలో తాజాగా శుక్రవారం ఘర్షణ చోటుచేసుకుంది.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రభాతవార్త

## రామయ్య భూములపై పట్టింపులేని ప్రభుత్వ శాఖలు





భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు చెందిన ఆలయ భూములపై రగడ చోటుచేసుకుంది. ఆంధ్ర, ఎటపాక మండల పరిధిలోని పురుషోత్తపట్నం గ్రామపంచాయితీ పరిధిలో భద్రాచలం రాముని మాన్యం ఉంది. గోశాలకు ఎదురుగా ఆక్రమణలు చోటు చేసుకోవడంతో శుక్రవారం దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు అక్కడికి చేరుకున్నారు. ఇండ్ల నిర్మాణం చేస్తుంటే వాటిని నిలిపి వేయాలని దేవస్థానం ఈవో రమాదేవి ఆక్రమణదారులకు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు, సిబ్బందికి, ఆక్రమణదారులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఒకరికికొకరు తోసుకోవడంతో దేవస్థానం సిబ్బందిలో కొంత మందికి స్వల్పగాయాలు కూడా చోటుచేసుకున్నాయి. హైకోర్టు పరిధిలో కంటెమ్మెంట్ కేసు ఉందని ఈ క్రమంలో ఆయల భూముల్లో ఎలా ఇళ్ళులు కడతారని దేవస్థానం ఈవో ప్రశ్నించారు. రాముని భూములకు న్యాయం లేదా అంటూ ఆమె మండిపడ్డారు. రెవెన్యూ, పోలీసుల అధికారులు సైతం ఎందుకు ఆలయ భూముల్లో ఆకమణలు జరుగుతున్నా చోద్యం చూస్తున్నారని ఈవో

2వ పేజీలో...

ఒంటరి పోరుతో అలసిపోతున్న ఆలయ ఉద్యోగులు

రెవెన్యూ, పోలీసు శాఖల సహాయ నిరాకరణపై విమర్శలు

మంత్రుల జోక్యమే శరణమంటున్న రామ భక్తులు

2 లో..



## సమిష్టికృషితో..

# లక్ష్యాలను సాధిద్దాం

- యంత్రాల పనిగంటలు పెంచాలి
- సకాలంలోనే బోనస్ అందిస్తాం
- సింగరేణి సంస్థ సీఅండ్ఎండీ ఎన్.బలరాం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 16 :
ఉత్పత్తి లక్ష్యాల సాధనకు భారీయంత్రాల పనిగంటలు పెంచాలని, సమిష్టికృషితో నిర్ధేశిత లక్ష్యాలను సాధిద్ధామని సింగరేణి సంస్థ సీఅండ్ఎండీ ఎన్.బలరాం అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పీకేఓసీ, మణుగూరు ఓసీ, సింగరేణి హైస్కూల్‌లను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముందస్తు ప్రణాళికలతో రోజూవారీ బొగ్గు ఉత్పత్తితో పాటు రవాణా చేయాలన్నారు.

# టూరిస్టులను ఆకర్షించేలా గిరిజన మ్యూజియం ఉండాలి

-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్

భద్రాచలం, ప్రభాతవార్త :
వేరే రాష్ట్రాల నుంచి భద్రాచలంకు వచ్చే టూరిస్టులకు ట్రైబల్ కల్చర్‌కు సంబంధించిన పాతతరం కళాకృతులు, వాటి చరిత్ర తెలిసే విధంగా మ్యూజియంలో పొందుపరచాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పా టిల్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ ప్రాంగణంలోని



16వ పేజీలో...

# బీజాపూర్‌లో సర్వీస్ రైఫిల్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్న హెడ్‌కానిస్టేబుల్



16వ పేజీలో...

## ఆలయ భూముల రక్షణలో అస్త్రసన్యాసం

(మొదటి పేజీ తరువాయి..)

ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ ఆలయ భూములకు సంబంధించి 250 కేసులు ఫైల్ అయ్యాని ఈవో తెలిపారు. గతంలో 46 కేసులు పెట్టినప్పటికి ఆ కేసులు రిజిష్టర్ కాకపోవడం ఎంతవరకు సమంజసం అని ఈవో ప్రశ్నించారు. ఇదిలా ఉండగా ఆక్రమణదారులు కొందరు తమకు కోర్టు ఆర్డర్ ఉందని తెలపడంతో ఆ ఆర్డర్ చూపించాలని రెవెన్యూ, పోలీసులు అధికారులు కోరారు. ఆలయ భూములపై గతంలోకూడా ఆక్రమణదారులకు, దేవస్థానం ఉద్యోగులకు ఘర్షణలు జరగగా తాజాగా శుక్రవారం మరోమారు రగడ చోటు చేసుకోవడంతో పురుషోత్తపట్నం గ్రామ శివారులో ఉద్రిక్త పరిస్తితులు ఏర్పడ్డాయి. ఆలయ భూములకు సంబంధించి కోర్టు కంట్మెంట్ చేసు నడుస్తోందని ఈ విషయంలో అనవసరమైన రాద్దాంతం సృష్టించవద్దని రామాలయం ఈవో పేర్కొన్నారు.

# సమిష్టికృషితో లక్ష్యాలను సాధిద్దాం

(మొదటి పేజీ తరువాయి..)

బొగ్గు నిల్వలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మ్యాన్‌పవర్‌తో పాటు యాంత్రికశక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకొని రక్షణతో కూడిన ఉత్పత్తి చేయాలన్నారు. వర్షపునీరు క్వారీల్లో నిల్వ ఉండకుండా, బొగ్గుఉత్పత్తికి, సరఫరాకు ఆటంకం ఏర్పడకుండా నీటిని తోడేసేందుకు అవసరమైన మోటార్లను ఏర్పాటుచేసుకోవాలన్నారు. నీటి పంపింగ్ ప్రక్రియ ఎప్పటికప్పుడు జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రైవేటు సంస్థలు, కోలిండియా నుంచి సింగరేణికి గట్టిపోటీ ఎదురవుతుందని, ఆ పోటీని ఎదుర్కొనేందుకు కేంద్రరాష్ట్రప్రభుత్వాల సహకారంతో కొత్త బొగ్గు బ్లాకులను పొందేందుకు కృషిచేస్తున్నామన్నారు. ప్రస్తుత ఉత్పత్తి సంవత్సరంలో ఒడిస్సాలోని నైనీ కోల్‌బ్లాకుతో పాటు కొత్తగూడెం వీకేగని, ఇల్లందు ఏరియాలో రొంపేడు ఓసీ, బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిఓసీని ప్రారంభించుకొని అధిక ఉత్పత్తి దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఇప్పటికే 235మెగావాట్ల సోలార్‌ప్లాంట్లను సింగరేణి మొత్తంమీద ఏర్పాటు చేశామన్నారు. దీనిని కనీసం వెయ్యి మోగావాట్లకు చేర్చాలని ఆలోచిస్తున్నామని ఆయన తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో కూడా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. మేడిపల్లి ఓసీ, రామగుండం నందు హైడ్రోపవర్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ ఏడాది 72మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలంటే ప్రతిఒక్కరు తమ విధి నిర్వహణలో రోజుకు 8గంటలు సంపూర్ణంగా పనిచేయాలన్నారు. భారీ యంత్రాల వినియోగాన్ని రోజుకు కనీసం 18గంటలకు పెంచాల్సిన అవశ్యకత ఉందన్నారు. సింగరేణీయులందరూ రక్షణతో కూడిన ఉత్పత్తితో పాటు నాణ్యమైన బొగ్గును వినియోగదారులకు అందజేసేందుకు కృషిచేయాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగులకు రావాల్సిన లాభాలవాటా, దీపావళి బోనస్, ఆర్థిక ప్రయోజనాలపై రాష్ట్రముఖ్య మంత్రితో చర్చించి వారి ఆదేశాల మేరకు సకాలంలో బోనస్ అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి, ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్వోటూ జీఎం డి.శ్యామ్ సుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, పీకేఓసీ పీవో లక్ష్మిపతిగౌడ్, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, కొండాపురం ఏజెంట్ టి.వీరభద్రరావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, మణుగూరు ఓసీ మేనేజర్ రాజేశ్వరరావు, పీకేఓసీ ప్రాజెక్టు మేనేజర్ రాంబాబు, ఇంజనీరు వీరభద్రుడు, సురేష్, రమేష్, అబ్దుల్‌షబ్బీరుద్దీన్, భాస్కర్‌రావు, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, ఐఎన్‌టీయూసీ వైస్‌ప్రెసిడెంట్ కృష్ణంరాజు, ఏరియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చర్చలు సఫలం






**-సమ్మెను విరమించిన ఏరియా ఆసుపత్రి కార్మికులు**

**-కలెక్టర్ హామీతో విధులు కొనసాగింపు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

గత నాలుగు రోజులుగా పెండింగ్ వేతనాలు ఇవ్వాలని భద్రాచలం ఏరియా హస్పిటల్ కార్మికులు చేస్తున్న సమ్మెను డా.ముక్కంటి వెంకటేశ్వర్లు నేతృత్వంలో డాక్టర్‌ల బృందం, కాంట్రాక్టర్ కలిసి కార్మికులతో చర్చలు జరిపి కలెక్టర్ చెప్పిన హామీతో సమ్మెను విరమించారు. ఈ సందర్భంగా డా.ముక్కంటి వెంకటేశ్వర్లు కార్మికులతో మాట్లాడుతూ .. వారం రోజుల్లో రావాల్సిన మూడు నెలల వేతనాన్ని కలెక్టర్ ఇస్తారని హామీ ఇచ్చారు. అలాగే కాంట్రాక్టర్‌తో ఉన్న ఇబ్బందులు పరిష్కరిస్తామని, అందువలన మీరు సమ్మెను విరమించాలని సమ్మెను కోరారు. అంగీకరించిన కార్మికులు వెంటనే విధుల్లో చేరారు. అనంతరం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.బీ.నర్సా రెడ్డి మాట్లాడుతూ .. గత నాలుగు రోజులుగా జరుగుతున్న సమ్మె విషయాలను ఎప్పటికప్పుడు పత్రికల ద్వారా మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తూ అధికారులకు కూడా తెలియజేయడం వలన అధికారులు స్పందించి చర్చలకు వచ్చారని, చర్చలు కార్మికుల సమక్షంలో నాయకుల సమక్షంలో అధికారులు జరిపారని, ముఖ్యంగా పెండింగ్ వేతనాలను ఒక వారం వ్యవధిలో ఇచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని, జీవో ప్రకారం వేతనాలు ఇస్తామని, అలాగే భవిష్యత్తులో వేతనాలు పెండింగ్ లేకుండా నెలనెల జీతాలు వేస్తామని, కాంట్రాక్టర్ హామీ ఇచ్చినందున, ప్రస్తుతం జ్వరాల సీజన్ అయినందున డెంగ్యూ, మలేరియా, ఫైరల్ ఫీవర్స్, ఎక్కువగా ఉన్నందున రోగులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నందుకు వారికి కూడా దృష్టిలో పెట్టుకుని మానవతా దృక్పథంతో ఈ సమ్మెను విరమించడం జరిగిందని, భవిష్యత్తులో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండకపోతే మరలా నిరవధిక సమ్మెకు దిగతామని తెలియజేశారు. ఈ చర్చల కార్యక్రమంలో ఆర్ఎంవో డా.సంతోష్, కాంట్రాక్టర్ రాంప్రసాద్, సిబ్బంది సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు సమ్మె రోజుల్లో సహకారం అందించిన సీపీయం నాయకులు గడ్డం స్వామి, సీపీఐ నాయకులు సాధనపల్లి సతీష్, కృషయ్య, ఎన్.నాగరాజు, జీ.లక్ష్మణ్, యూనియన్ బాధ్యులు రమాదేవి, నాగరాజు, రమణమ్మ, నిర్మల, గీత, వరలక్ష్మి, భవాని, నరేందర్, కృష్ణ, నరసింహారావు, కార్మికులు ఉన్నారు.

## అడిషనల్ కలెక్టర్ అకస్మిక తనిఖీ



**ప్రభాతవార్త కన్నాయిగూడెం**

కన్నాయిగూడెం మండలంలోని ఐలాపూర్ గ్రామపంచాయితిని ములుగు అడిషనల్ కలెక్టర్ పి శ్రీజ అకస్మికంగా తనిఖీచేసారు. చిన్నబోయినపల్లి గ్రామం నుండి దోడ్ల, కొండాయి మీదుగా ద్విచక్ర వాహనం, వీలులేని సందర్బంలో కాలినడక ద్వారా వాగులు, వంకలు దాటూతు ఐలాపూర్ గ్రామన్ని చేరుకున్నారు. గ్రామంలో తిరుగుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలోని పనులను గ్రామంలోని వివిధ రకాల అభివృద్ధి పనులను పరిశిలించారు. ఐలాపూంలో గల గిరిజన అశ్రమపాఠశాలను పరిశిలించారు. అనంతరం గ్రామపంచాయితి రికార్డులను, సిబ్బంది పనితీరును తనిఖీ చేసారు. గ్రామంలొని సమస్యలను అగ్రామ ప్రజలను అడిగి తేలుసుకున్నారు. రోడ్డు పరిస్థితులను, విధ్యుత్ సమస్యనుగ్రామస్తులు కలెక్టర్‌శ్రీజకు తెలిపారు. త్వరలోనే గ్రామసమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని అన్నారు.

## కేయూ సైన్స్ డీన్‌గా ఆచార్య హనుమంతు

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 16 ప్రభాతవార్త :**



కేయూ సైన్స్ విభాగాల డీన్‌గా రసాయన శాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య గుగులోతు హనుమంతును వైస్ ఛాన్సలర్ ఇన్‌చార్జి కరుణ వాకాటి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఆచార్య మనుమంతు విశ్వవిదానయాలయంలో 22సంవత్సరాల బోధనా, పదిసంవత్సరాల పరిశోధన అనుభవం ఉన్న ఆచార్య హనుమంత్ విశ్వవిద్యాలయ వసతి గృహ సంచాలకులుగా, రసాయన శాస్త్ర విభాగ అధిపతిగా, పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా, యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్‌గా, యూనివర్శిటీ పీజీ కళాశాల, జనగామ ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. ప్రస్తుతం అకాడమిక్ ఆడిట్ డీన్‌గా ఉన్నారు. ఆచార్య హనుమంత్ ప్రస్తుత సైన్స్ విభాగాల డీన్ ఆచార్యపి.మల్లారెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య హనుమంత్‌ను అభినందించారు.

## హాస్టల్ సమస్యలను పరిష్కరిస్తా

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**శాయంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే ఎంజెపి గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కారించాలని బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మారేపల్లి క్రాంతి కుమార్ ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని ఎస్వీకేకే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావుపూలే సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థుల 25 సంవత్సరాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చిన స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను ఎమ్మెల్యే నిధులు 10కోట్ల నుండి 4కోట్ల 50లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. అన్ని గురుకుల హాస్టళ్లు ఉండే విధంగా ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవనాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంజెపి గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరిస్తానని అంతేకాకుండా భూపాలపల్లి నియోజకవర్గంలో ఉన్న విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చొరవచూపుతానని, ప్రతి గురుకుల హాస్టల్లో గ్రంధాలయాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. శాయంపేట మండలానికి అంబులెన్స్ కోసం ఎమ్మెల్యే నిధులు ఇచ్చినప్పటికీ అధికారుల జాప్యం వల్ల ఆలస్యమవుతుందని, వెంటనే ప్రతి సమస్యను పరిష్కారిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, మారేపల్లి విజయ్ కుమార్, మారపెల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



నేరాలు-దారుణాలు

# కర్తవ్య నిర్వహణలో రమణమూర్తి ఆదర్శం

**- ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ సేవా పథకం**

**- ఖమ్మం కమీషనరేట్‌కు అరుదైన అవకాశం**

**- పద్నాలుగేళ్ళ సర్వీసులో పలు సేవా పథకాలు**

**- నగర ఎసీపికి పలువురు ప్రశంసలు**

క్రైమ్ ఖమ్మం ఆగస్టు 16, ప్రభాతవార్త :

కర్తవ్య నిర్వహణలో ఖమ్మం నగర ఏసీపీ యస్‌వి రమణమూర్తి ఆదర్శంగా నిలిచారు. విధి నిర్వహణలో పట్టుదల ,ప్రతిభకు నిదర్శనం పద్నాలుగేళ్ళ సర్వీసులో పలు సేవా పథకాలు అందుకొని ఉత్తమ పోలీసు అధికారిగా మన్ననలు పొందుతూ వస్తున్నారు. 1995 యస్ఐ బ్యాచ్ కు చెందిన రమణమూర్తి 2010 లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా 2021లో డియస్‌పి గా ఉద్యోగోన్నతులు పొందారు. గతంలో సేవా పథకం, ఉత్తమ సేవాపథకాలు సైతం



అందుకున్నారు. 2022లో ఇండియన్ పోలీస్ మెడల్‌ను సైతం పొందారు. తాజాగా ఈ ఏడాది జరిగిన ఎన్నికల ముందు ఖమ్మం నగర ఎసీపీగా నియమితులై ఉద్యోగ బాధ్యతల్లో మంచి పేరు ప్రఖ్యాతులు పొందిన తరుణంలో రమణమూర్తికి మరొక అరుదైన అవకాశం లభించింది. గతంలో ఎసీబీ విభాగంలో విధులు నిర్వహించిన సందర్భంలో ఉత్తమ సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగాఆయనకు సీయంవో కార్యాలయంలో నుంచి సమాచారం రావడంతో హుటాహుటీనా హైదరాబాద్ కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రమణమూర్తికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ సేవా పథకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ రమణమూర్తి సీయం రేవంత్‌రెడ్డి సమక్షంలో సేవాపథకాన్ని అందుకోవడం పట్ల అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు



క్రైమ్ ఖమ్మం ఆగస్టు 16, ప్రభాతవార్త :

యువత భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు మాదక ద్రవ్యాల మహమ్మారిని అరికడదామని నగర వన్‌టౌన్ సీఐ ఉదయ్‌కుమార్, టిజిఎన్‌బి, సీఐ రాము పిలుపునిచ్చారు. శుక్రవారం ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ బ్యూరో ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. కళాశాలలు, విద్యాలయాల్లో సదస్సులు నిర్వహించి యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకతను వివరించారు. డ్రగ్స్ నుసమూలంగా నిర్మూలించడానికి ప్రజల్లో చైతన్యం కల్పించి కూకటివేళ్లతో అరికట్టటానికి విద్యార్థుల తల్లిదండ్రులు , మేధావుల సహకారం ఎంతో అవసరమని సూచనలు చేశారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమ కారులకు గుర్తింపు ఇవ్వాలి

## - కోదండరామ్‌ను కలిసి విజ్ఞప్తి చేసిన డిఆర్‌కె. రాజు

తల్లాడ, ఆగస్టు 16, ప్రభాతవార్త

తెలంగాణ మలిదశ ఉద్యమ కారులకు గుర్తింపు ఇవ్వాలని ఆ సంఘం జిల్లా నాయకుడు డిఆర్‌కె. రాజు ఎమ్మెల్సీ కోదండరామ్‌కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం శుభాకాంక్షలు తెలిపి తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన కుటుంబాలతో



పాటు బలిదానం చేసుకున్న కుటుంబాలను ఆదుకోవాల్సి న పరిస్థితి ఏర్పడిందని, తెలంగాణ ఉద్యమంలో కోదండరామ్‌కు జిల్లా నుండి సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగిందని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి అన్ని విధాలుగా ఉద్యమకారులను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీగా కోదండరామ్‌ను ఎంపిక చేయడం పట్ల ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు రాజు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక సీజ్



ములకలపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త:

మండలంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను రెవెన్యూ అధికారులు పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. సంజీవపల్లి గ్రామంలో ఎల్ రాంబాబు తన ఇంటి వద్ద నిల్వ ఉంచిన ఇసుకను గిరిధావర్-2 భద్రు శుక్రవారం తనిఖీ చేశారు. అట్టి నిల్వ ఉంచిన ఇసుకకు సంబంధించి ఎటువంటి పత్రాలు లేక పోవడంతో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకగా రెవెన్యూ అధికారులు గుర్తించారు. ఈ మేరకు 8 ట్రక్కుల ఇసుక అక్రమంగా నిల్వ ఉంచినదిగా గుర్తించి సీజ్ చేశారు.

# ప్రజావేదికలో వెల్లడైన ఉపాధి పనుల్లో అవినీతి



చంద్రుగొండ, ఆగస్టు 16 - ప్రభాతవార్త:

రూ.3.51 కోట్ల మేరకు ఉపాధి పనులు జరిగాయి. వీటిలో మెటీరియల్ కాంపోనెంట్ రూ.26.46 లక్షలు, కూలీలకు చెల్లించిన నిధులు రూ.3.25 కోట్లు కేటాయించారు. సామాజిక తనిఖీ ప్రజావేదికకు జిల్లా అదనపు డీఆర్‌డీవో ఎస్.రవి, జిల్లా క్వాలిటీ కంట్రోల్ విజిలెన్స్ అధికారి రమణ, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి అనూష, జిల్లా అంబుడ్స్ మెన్ ప్రకాష్, జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారి అనీల్‌కుమార్, స్టేట్ రీసోర్స్ పర్సన్ కొమరయ్య, ఎంపీడీవో అశోక్‌లు హాజరయ్యారు. 14 పంచాయతీల్లో జరిగిన ఉపాధి పనుల్లో చాలా చోట్ల అవినీతికి పాల్పడ్డట్లు వెల్లడైంది. దామరచర్ల పంచాయతీలో రహదారి పక్కన 400 మొక్కలు నాటితే నెలకు 25 మస్టర్లు ఇచ్చి వాటిని సంరక్షించాల్సి ఉండగా అదనంగా రూ.28 వేలు చెల్లించినట్లు ప్రజావేదికలో బెండాలపాడు పంచాయతీలో కొబ్బరి మొక్కలు 7 మంది రైతులు గుంతలు తవ్వుకొని మొక్కలు నాటుకున్నారు. మేట్ రైతుల చెల్లించాల్సి న ఉపాధి డబ్బులు చెల్లించకుండా అతని బందువులు, పరిచయస్తులు పేర్లు రాసుకొని 87 మందికి డబ్బులు చెల్లించినట్లు రూ.1.66 లక్షలు పక్కదారి పట్టినట్లు వెల్లడైంది. మంగయ్యబంజర్ పంచాయతీలో మేట్ 252 మంది కూలీల వద్ద ఎక్కువ డబ్బులు వచ్చేలా చేస్తానని రూ.2.25 లక్షలు కూలీల వద్ద అక్రమంగా వసూలు చేసినట్లు వెల్లడించారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో నాటిన మొక్కల్లో సగానికి పైగా చనిపోయినట్లు వెల్లడించారు. 14 పంచాయతీల్లో రూ.1,48, 798 రికవరీ చేసినట్లు చెప్పారు. ఆరు పనులను క్వాలిటీ కంట్రోల్ విభాగ అధికారిచే విచారణ చేయాలని ఇద్దరు మేట్లపై పోలీసు కేసు నమోదు చేయాలని అధికారులు ఎంపీడీవో అశోక్‌ను ఆదేశించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ముదిగొండ, ఆగస్టు 16, ప్రభాతవార్త :



ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో శుక్రవారం ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మరొకరు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని గోకినేపల్లి జాతీయ రహదారిపై నిలిపివున్న లారీని వెనుకనుంచి బలంగా ఢీ కొనడంతో గుగులోతు సంతోష్ (22) సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందాడు. మంగాపురం తండాకు చెందిన సంతోష్, గుగులోత్ సతీష్ ద్విచక్ర వాహనంపై ఖమ్మం వెళ్లి తిరిగి స్వగ్రామం వస్తుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. మృతి చెందిన సంతోష్ ఇంటర్ చదువుతుండగా సతీష్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కలిసిమెలిసి తిరిగిన మిత్రుల్లో సంతోష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తీవ్రంగా గాయపడ్డ సతీష్‌ను ఖమ్మం ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ధరణిలో జరిగిన లోపాలు కొత్త చట్టంలో పునరావృతం కాకూడదు

## - రైతు సంఘాల నేతల డిమాండ్

కొత్తగూడెం అర్బన్, - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో శేషగిరిభవన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన రెవెన్యూ ముసాయిదా బిల్లుపై రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో నేతలు ముత్యాల విశ్వనాథం, ఏపూరి బ్రహ్మం, అన్నవరపు సత్యనారాయణ, కనగాల అనంతరాములు, ఊక్లా నాయక్‌లు మాట్లాడారు. గతంలో 2020లో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త రెవెన్యూ బిల్లులో ఎటువంటి లోపాలు లేకుండా పటిష్ఠంగా రాష్ట్ర రైతాంగానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రూపొందించాలని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో సలిగంటి శ్రీనివాస్, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, కొమరి



హనుమంతరావు, కమటం సురేష్, పద్దం విజయలక్ష్మీ, వాడే లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




## అభాగ్యునికి ఆధార్‌తో బాసట

**-యూడాయ్ ఉన్నతాధికారుల చొరవ**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



కాలు విరిగి చికిత్స చేయించుకోవటానికి ఆధార్‌కార్డు లేక అవస్థలు పడుతున్న ఓ అభాగ్యునికి యూడాయ్ ఉన్నతాధికారులు బాసటగా నిలిచారు. శిల్పినగర్ ప్రాంతంలో చెల్లూరి మల్లయ్య అనే వృద్ధుడు భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగించేవాడు. గత ఆరు నెలల క్రితం చిన్నజీయర్‌స్వామి మఠం వద్ద డ్రైనేజీలో పడి కాలు విరగడంతో చికిత్స చేయించుకోవటానికి ఆర్థిక స్థోమత సరిపోకపోవడంతో ప్రభుత్వాసుపత్రికి వెళ్తే ఆరోగ్యశ్రీలో సర్జరీ చేయటానికి ఆరోగ్య శ్రీ అడిగారు. దీంతో విరిగిన కాలుతో ఆరునెలలుగా అష్టకష్టాలు పడుతున్న క్రమంలో భిక్షాటన చేసుకుంటూ శుక్రవారం అంబేద్కర్ సెంటర్‌లోని చేతనా మీ సేవా వద్దకు వచ్చి తన గోడును నిర్వాహకులు భూక్య రంజిత్‌నాయక్‌ను విన్నవించడంతో యూడామ్ ఉన్నతాధికారి చైతన్యరెడ్డిను సంప్రదించి వివరాలు పంపారు. వెంటనే రంజిత్ నాయక్ పట్టణ ప్రముఖులు వాసిరెడ్డి రమేష్‌బాబు చేతులమీదుగా అందజేశారు. ఆరు నెలలుగా పడుతున్న కష్టానికి మీ సేవా నిర్వాహకుడి స్పందనతో వెంటనే లభించిందని కన్నీటిపర్యంతమయ్యాడు. ఈ కార్యక్రమంలో మీ సేవా సిబ్బంది ఈశ్వర్, విజయ్, ఉపాధ్యాయులు ధారావత్ భాస్కర్, బాసు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి ప్రశంసాపత్రం అందుకున్న సరిత

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో ధరణి ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న సరిత ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసాపత్రంను అడ్మినిస్ట్రేషన్ అధికారి గన్యానాయక్ చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు ప్రశంసించారు.

## భద్రాద్రి రామాలయంలో వరలక్ష్మి వ్రతపూజలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాద్రి రామాలయంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఆలయ అర్చకులు వివిధ రకాల పూలతో అలంకరించారు. పలు రకాల నైవేద్యాలను అమ్మవారికి సమర్పించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.



## వైఆర్‌జీ లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో మెగా హెల్త్‌క్యాంపు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో వైఆర్‌జీ లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యలో మెగా హెల్త్‌క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ హెల్త్ క్యాంపు శిభిరంలో హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహణ కలిగించి రక్త పరీక్షలు గర్భిణీ స్త్రీలకు, ఇతరులకు రక్త పరీక్షలు చేశారు. వైఆర్‌జీకే సూపర్‌వైజర్ కావేరి, లింక్ వర్కర్ జరీనా మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ హెచ్‌ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకోవాలని, యువతకు, గ్రామస్తులకు తెలియజేశారు. ఈ క్యాంపు హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై సుఖవ్యాధులు, క్షయ వ్యాధులుపై అవగాహన కలిగించి రక్త పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరి కిరణ్, ఏనం రోషమ్మ, జయసుధ, ఆశావర్కర్స్ రమణ, లక్ష్మీ, అంగన్‌వాడీ వర్కర్స్ వెంకాయమ్మ, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండండి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఈ.రాజేష్ సూచించారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ .. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీని అదునుగా తీసుకుని, సైబర్ నేరస్తులు బ్యాంకుల పేరుతో, వాట్సాప్ ప్రొఫైల్ ఫోటోలో బ్యాంకు లోగోలతో వాట్సాప్‌ప్లో బ్లూ కలర్‌లో కొన్ని మోసపూరితమైన లింకులు పంపి, మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. అటువంటి వారి పట్ల ప్రజలు, రైతులు అప్రమత్తంగాఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ళు పంపిన లింకులు టచ్ చేయవద్దన్నారు.

## పర్ణశాలలో శ్రీలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల దేవాలయంలో నూతనంగా ప్రతిష్టించబడిన శ్రీలక్ష్మీ అమ్మవారికి శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, సహస్త్ర నామార్చన తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. అర్చకస్వాములు భక్తులకు చక్కెరపొంగలి ప్రమాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ముఖ్య అర్చకుడు శేషం కిరణ్‌కుమార్‌ఆచార్యులు, మదన్‌మోహనాచార్యులు, నర్సింహాచార్యులు, పలువురు ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పలు హాస్టల్‌లను తనిఖీ నిర్వహించిన తహసిల్దార్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం తహసిల్దార్ అశోక్‌కుమార్ మండలంలోని దుమ్ముగూడెం, లక్ష్మీనగరం గ్రామాల్లో ఉన్న పలు వసతి గృహాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న కస్తూరిభా పాఠశాల, బీసీ వసతి గృహాన్ని ఆయన పరిశీలించారు. కస్తూరిభా ఆశ్రమ పాఠశాలలో త్రాగునీటి సమస్యను గుర్తించి చరవాణి ద్వారా మిషన్ భగీరథ అధికారులకు తెలియజేశారు. అలాగే విద్యుత్ సమస్య కూడా నెలకొని ఉండడంతో విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే బీసీ, ఎస్సీ వసతి గృహాల్లో ఆర్వో వాటర్ ప్లాంట్ పనితీరును పరిశీలించారు. లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న గిరిజన బాలికల వసతి గృహాన్ని సందర్శించి వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న మెనో తదితర మౌళిక సదుపాయాలను పరిశీలించారు.

## ఉచిత ఆయుర్వేద వైద్యశిభిరం విజయవంతం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఆర్లగూడెం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కాటాయిగూడెం, ములకపాడు గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిభిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపు ఇంచార్జ్ డా.ఉషారాణి ప్రజలతో మాట్లాడుతూ .. ఆయుర్వేద వైద్యంలో పలు రకాల వ్యాధులకు చికిత్సలు చేయించుకోవచ్చునని, గ్యాస్ట్రిక్ ట్రబుల్, రక్తపోటు, మోకాళ్ళనొప్పులు, నడుం నొప్పులు, షుగర్, కీళ్ళనొప్పులు, దగ్గు, మలబద్ధకం, చర్మవ్యాధులు, మూత్ర సంబందించిన వ్యాధులు, స్త్రీలకు సంబంధించిన వ్యాదులు అలర్జి తదితర వ్యాధులకు ఆయుర్వేద వైద్యం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం పలువురు రోగులకు వైద్యపరీక్షలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీపీఎం డా.మహేష్‌గౌడ్, ఫార్మాసిస్టు రజిత, ఎస్‌సీఎస్ ఈశ్వరి, విజయ్‌కుమార్, కిషోర్, తనూజ, ఏఎన్ఎం అనిత, ఆశావర్కర్‌లు టి.రమణ, రమ్య, ఎస్.రమణ, టీ.అరుణ పలువురు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ నాయకుడికి తగిన ప్రాధాన్యతపై హర్షం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ ఉద్యమ నాయకుడు తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా నియమించబడి శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యార్థి జేఏసీ నాయకుడు దుమ్ముగూడెం మండలం ఎం.కాశీనగరం గ్రామానికి చెందిన డా.గడ్డం ఆధామ్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఉద్యమ నాయకుడికి తగిన ప్రతిఫలం దక్కడం ఎంతో ఆనందంగా ఉందని, తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ కోదండరామ్‌తో పనిచేసే అవకాశం తనకు వచ్చిందని, విద్యార్థి జేఏసీ యువగర్జన సకల జనుల సమ్మె, సాగర్‌హారం ఇలా అనేక పోరాటాలు ప్రొఫెసర్ కోదండరామ్‌తో కలిసి చేశామని, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రాజనీతి శాస్త్రం విభాగంలో తన గురువు అయిన కోదండరామ్‌కు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వంలో ఎమ్మెల్సీ పదవి దక్కడం తెలంగాణ ప్రజలకు న్యాయం చేకూరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాష్ట్రపతి నిలయంలో త్రివేణి విద్యార్థిని నృత్య ప్రదర్శన

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 16 - ప్రభాతవార్త:



స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఏ.లక్ష్మీసాహితికి 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో జరిగిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనకు గాను ప్రముఖుల ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ విద్యార్థినిని, నృత్యగురువు సీతాప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించారు. సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రం అందుకున్న పిచ్చయ్య



లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 16 - ప్రభాతవార్త:

కొత్తగూడెం ఫారెస్టు చెక్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న పిచ్చయ్య ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పంద్రాగస్టు సందర్భంగా డీఎఫ్‌వో కిష్టాగౌడ్ చేతుల మీదుగా ఆయనకు ప్రశంసా పత్రాన్ని అందించారు. ఆయనకు గతంలో చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిల హయాంలో రెండు సీఎం మెడల్స్, కలెక్టర్ అవార్డు ఒకటి, డీఎఫ్‌వో అవార్డులు ఐదు అందుకున్నారు.

## అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ ఖబడ్దార్: తోట దేవీ ప్రసన్న

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 16 - ప్రభాతవార్త:

ఆర్టీసీ బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్స్‌లు, రికార్డింగ్ డాన్సులు చేసుకోవచ్చు అని కేటీఆర్ అత్యంత అసభ్యరంగా మాట్లాడటం సరికాదని, మీ తండ్రి మీకు నేర్పిన సంస్కారం, గౌరవం ఇదేనా అని కాంగ్రెస్ పార్టీ మహిళా విబాగం జిల్లా అద్యక్షురాలు తోట దేవీప్రసన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఆడపడుచులు అంతా బ్రేక్ డానునసలు చేస్తున్నారా., ఆడవాళ్లంటే మీకు గౌరవం లేదా అని ప్రశ్నించారు. మహిళల పట్ల కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉందని, బేషరతుగా కేటీఆర్ తెలంగాణ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలన్నారు. గత పది సంవత్సరాలుగా హైదరాబాద్‌లో క్లబ్‌లు, పబ్బులు, బ్రేక్ డాన్సులు నీతి మాలిన బతుకులు మీవని, మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళల కోసం సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నామని, అందులో భాగంగా పేద మహిళలకు రవాణా భారాన్ని తగ్గించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నామని, ఇది చూసి ఓర్వలేకనే ఇలాంటి మాటాలు మాట్లాడుతున్నావా అంటూ నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగపడే పథకాలు అమలు చేరసిందని, అందులో భాగంగానే ఉచిత బస్సు ప్రయాణాల ఖర్చు ప్రభుత్వమే భరించాలని కొంతలో కొంతైనా వారిని ఆదుకోవచ్చుని ఉద్దేశంతోనే ఉచిత బస్సు ప్రవేశపెట్టారని, దాన్ని కూడా అవహేళన చేస్తే సహించేది లేదని అన్నారు. వెంటనే కేటీఆర్ మహిళలకు క్షమాపణ చెప్పాలన్నారు.

## ఉత్తమ సేవలను అందించాలి: సీఎండీ బలరామ్



కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు16 - ప్రభాతవార్త:

ఉద్యోగులకు ఉత్తమ సేవలను అందించేలా కృషి చేయాలని సీఎండీ బలరామ్ అన్నారు. శుక్రవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో నూతనంగా నిర్మించిన ఐటీ - ఈఆర్‌పీ కార్యాలయాన్ని సీఎండీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఈఅండ్‌ఎం డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎన్‌వీకే.శ్రీనివాస్, డైరెక్టర్ పీఅండ్‌పీ వెంకటేశ్వరరెడ్డి, గుర్తింపు సంఘం (ఏఐటియుసీ) బ్రాంచ్ సెక్రటరి ఎస్‌వీ.రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియుసి) ఉపాధ్యక్షుడు పీతాంబర రావు, కార్పొరేట్ సీఎంఓఏఐ ఉపాధ్యక్షుడు ఏఎల్‌ఎస్‌వీ సునిల్‌వర్మ, జీఎంలు సుభానీ, జక్కం రమేశ్, రామ్‌కుమార్, ప్రాజెక్టు మేనేజర్ హరప్రసాద్, జీఎం సివిల్ సూర్యనారాయణ, కార్పొరేట్ విభాగంలోని పలు శాఖల జనరల్ మేనేజర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్లు తక్షణమే పంపిణీ చేయాలి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 16 - ప్రభాతవార్త:



జిల్లాలో నెలలు గడుస్తున్నప్పటికీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడానికి అధికారలు చొరవ చూపడం లేదని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ ఆరోపించారు. ప్రతీ నియోజకవర్గానికి వంద చొప్పున కేటాయించిన కుట్టు మిషన్లు ఎందుకు పంపిణీ చేయడం లేదనిఆయన ప్రశ్నించారు. పినపాక నియోజకవర్గం మినహా ఇతర ఏ నియోజకవర్గంలో పంపిణీ జరగలేదని అన్నారు. కుట్టు మిషన్ల కోసం మహిళలు వెయ్యి కండ్లతో ఎదురుచూస్తున్నారని, తక్షణమే పంపిణీ చేయకపోతే కుట్టు మిషన్లకు ఎంపికైన మహిళలతో ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

## రైతులకు రుణమాఫీ చేసిన సీఎంకు ధన్యవాదాలు



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 16 - ప్రభాతవార్త:

కొత్తగూడెం సొసైటీలోని రైతులకు రూ.3.24 కోట్లు రుణాలు మాఫీ చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సొసైటీ పాలకవర్గం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. శుక్రవారం సొసైటీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో చైర్మన్ మండె వీరహన్మంతరావు పాల్గొని మాట్లాడారు. సొసైటీలో అప్పు తీసుకున్న 908 మంది రైతులకు రెండు విడతల కింద రూ.3,24,39,821 రుణమాఫీ నిధులను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, ఆ రుణ మాఫీ నిధులను తిరిగి రైతులకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రంలో సొసైటీ ఉపాధ్యక్షుడు కూచిపూడి జగన్నాథరావు, డైరెక్టర్లు వేల్పుల మల్లేష్, బండి అమృతరావు, గుగులోత్ చందర్, కర్నాటకపు రాంచందర్‌రావు, తీట్ల విజయకుమారి, పోటు వెంకటేశ్వరరావు, గుగులోత్ విజయ, కంటెం సత్యనారాయణ, సంఘం సెక్రటరీ పండ్ల సారయ్యులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఆంగ్లభాష నైపుణ్యాలతో అవకాశాలు మెరుగవుతాయి: సీఎండీ బలరామ్

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు16 - ప్రభాతవార్త:



ఆంగ్లభాష నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకుంటే అవకాశాలు విస్తృతమవుతాయని సింగరేణి సీఎండీ బలరామ్ అన్నారు. శుక్రవారం కొత్తగూడెం సింగరేణి మహిళా కళాశాలలో ఆంగ్లభాష ప్రయోగశాల(ల్యాబ్)ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతు ఆంగ్లభాషపై పట్టును సాధించడం ప్రస్తుత సమాజంలో కీలకమవుతుందన్నారు. విద్యార్థులు భాషా పాటవాన్ని మరింత పెంచుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రయోగశాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రూ.13.55లక్షల వ్యయం తో 20నూతన కంప్యూటర్లను ల్యాబ్‌లో అందుబాటులో ఉంచామన్నారు. బెంగళూరుకు చెందిన తలియోలా ఇన్ఫోటెక్ సంస్థ రూపొందించిన సాఫ్ట్‌వేర్ భాష నైపుణ్యాలను పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎన్‌వీకే.శ్రీనివాస్, డైరెక్టర్ (పీఅండ్‌పీ) వెంకటేశ్వరరెడ్డి, డైరెక్టర్ (ఈఅండ్‌ఎం) డి.సత్యనారాయణ రావు, జీఎం(సీడీఎన్) ఎస్‌డీఎం సుభాని, జీఎం (సెక్యూరిటీ), పర్సనల్, ఐఆర్‌అండ్‌పీఎం బీఆర్.దీక్షితులు, జీఎం (ఎడ్యుకేషన్) బెనెడిక్ట్ నికోలస్, జీఎం (సివిల్) సూర్యనారాయణ, ఏజీఎం (పర్సనల్) శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ శారద, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆరోగ్య సంరక్షణకు క్రీడలకు ప్రాధాన్యతను ఇవ్వాలి

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు16 - ప్రభాతవార్త:

ఆరోగ్య సంరక్షణలో భాగంగా క్రీడలకు తగిన సమయం, ప్రాధాన్యతను ఇవ్వాలని సీఎండీ బలరామ్ అన్నారు. శుక్రవారం కొత్తగూడెంలోని ఇల్లెందు బంగ్లోస్‌లో రూ.38లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన





సింథటిక్ లాన్‌టెన్నిస్ కోర్టును ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతు ఆరోగ్య పరిరక్షణకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించి, ఆనందాన్ని పెంపొందిస్తాయన్నారు. సంస్థలో క్రీడలకు తగిన ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఈఅండ్‌ఎం సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎన్‌వీకే.శ్రీనివాస్, డైరెక్టర్ (పీఅండ్‌పీ) వెంకటేశ్వరరెడ్డి, జీఎంలు సుభానీ, రవికుమార్, సూర్యనారాయణ, మనోహర్, వెంకటరమణ, దామోదర్‌రావు, సుబ్బారావు, ఏజీఎం శ్రీనివాసరావు, డీజీఎంలు రాజశేఖర్, రాజీవ్‌కుమార్, డీవైపీఎం కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## సంతానవేణుగోపాల స్వామి ఆలయంలో శ్రావణమాసం పూజలు

జూలూరుపాడు, ప్రభాతవార్త:

శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా మండలంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతాలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేకంగా కుంకుమార్చన పూజలు భక్తిశ్రద్ధలతో చేశారు. అమ్మవారికి నైవేద్యంగా పిండి వంటలు, పండ్లు



సమర్పించారు. కాకర్లలో వేంచేసియున్న సంతానవేణుగోపాల స్వామి ఆలయంలో చైర్మన్ చెరుకుపల్లి కృష్ణయ్య ఆధ్వర్యంలో శ్రావణమాసం పూజలను అత్యంత వైభవంగా నిర్వహించారు.



ఈకార్యక్రమంలో డిల్లీ వెంకటేశ్వర్లు, అల్లాడి నరసింహారావు, మిర్యాల రమేష్‌లు పాల్గొన్నారు.

## రైతు సంఘ నాయకుల అరెస్టులను ఖండించాలి



ములకలపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త:
సీతారామప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి వచ్చిన సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి రైతాంగ సమస్యలపై వినతిపత్రం అందించేందుకు వెళ్తున్న రైతు సంఘ నాయకులను పోలీస్‌లు అక్రమంగా అరెస్టులు చేశారని ఈ చర్యను ప్రజాస్వామిక వాదులు ఖండించాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు కోరారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని రెండు పంప్‌హౌజ్‌లు ఒడ్డురామవరం, కమలాపురంలు ఉండగా వీటి నుండి ఇతర ప్రాంతాలకు తీసుకువెళ్తున్నారని అన్నారు. మండలంలో వర్షాధార భూములు, బీడు భూములు ఉన్నాయని వీటికి నీరు అందించిన తరువాతనే ఇతర ప్రాంతాలకు తరలించాలని అన్నారు. ఈ ప్రాజెక్టుతో వేలమంది రైతులు భూములు కోల్పోయారని కావున ఈ ప్రాంత రైతులకు న్యాయంచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మండలంలోని భూములకు సాగునీరు అందకుంటే ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఊకంటి కుమార్, గొగ్గల ఆదినారాయణ, నిమ్మల మధు, గడ్డం వెంకటేశ్వర్లు, గోపగాని లక్ష్మి నర్సయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఏజెన్సీ మండలాలకు ఇవ్వాలి



ములకలపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త:
సీతారామ ప్రాజెక్టు నీళ్ళు జిల్లా ఏజెన్సీ ప్రజలకు ఇచ్చినాకనే మైదాన ప్రాంతాలకు తరలించాలని న్యూడెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ సంబంధిత డిమాండ్‌పై నిరసన కార్యక్రమం చేస్తున్న సిపిఐఎంఎల్ రాష్ట్ర నాయకులు అవునూరి మధు, తుపాకుల నాగేశ్వరావు, ఐఎఫ్‌టియు నాయకులు కేసారంగ పాణి, తోడెటి నాగేశ్వరావులను అరెస్టు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. 2016లో ప్రారంభించిన సీతారామ ప్రాజెక్టు నీళ్ళు ఇంతవరకూ పూర్తి ఏజెన్సీ జిల్లా అయిన భద్రాద్రి జిల్లాకు ఒక్క చుక్క నీరు ఇవ్వకుండా ఇప్పుడు ప్రారంభం చేసి మైదాన ప్రాంతాలకు తరలించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. జిల్లాలో ప్రజా ఓట్లతో గెలిచిన నలుగురు ఎమ్మెల్యేలు ప్రజల పక్షాన సీతారామ ప్రాజెక్టు నీళ్ళ గురించి మాట్లాడకపోవడం సిగ్గుచేటుగా ఉందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు నీళ్ళపై సిఎం స్పష్టమైన హామీ ఇవ్వాలని, నాయకుల అరెస్టు క్రమంలో దురుసుగా ప్రవర్తించిన పోలీస్‌లను సస్పెండ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు గౌని నాగేశ్వరరావు, ఎస్‌కె ఉమర్, కొండ కృష్ణ, వంక సురేష్, వెంకటేష్, ఆదినారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 50వ సారి రక్తదానం చేసిన ఆనంద్ అగర్వాల్

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 16 - ప్రభాతవార్త:



పట్టణానికి చెందిన ఆనంద్ అగర్వాల్ అనే యువకుడు 50 సార్లు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకుంటున్నాడు. ఇప్పటి వరకు 49 సార్లు రక్తదానం చేసిన ఆనంద్ అగర్వాల్ శుక్రవారం 50వ సారి రక్తదానం చేసి అందరి అభినందనలు అందుకుంటు న్నాడు. ఎంతోమంది యువకులకు ఆయన ఆదర్శంగా నిలుస్తున్నాడు. 18 ఏండ్లు నిండిన ఆరోగ్యవంతులెవరైనా రక్తదానం చేయవచ్చున్నారు.

## జీవితాంతం ప్రజాసేవలో ఉంటా: కొత్వాల




పాల్వంచ, ఆగస్టు 16 - ప్రభాతవార్త:
తాను తన జీవితాంతం వరకు ప్రజాసేవలో ఉంటానని, ఆదరిస్తున్న కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలకు, జిల్లా రైతాంగానికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలోని ఆయన స్వగృహంలో కొత్వాల జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. పాల్వంచ, కొత్తగూడెం, సూజతనగర్ ప్రాంతాలకు చెందిన వందలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, ప్రజలు పాల్గొని కొత్వాలను శాలువ కప్పి పుష్పగుచ్ఛాలు అందించారు. శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొత్వాల మాట్లాడుతూ... తాను గత 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో, కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రజాసేవ చేస్తున్నానని, దానికి నియోజకవర్గంలోని ప్రజల సహకారం ఎంతో ఉందన్నారు. గత 18 సంవత్సరాలుగా మూడు సార్లు పాల్వంచసహకార సంఘం అధ్యక్షుడిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్‌గా, ఇప్పుడు డీసీఎంఎస్ చైర్మన్‌గా, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా పదవుల్లో ఉన్నారన్నారు. ఆదరిస్తున్న మంత్రులు పొంగులేటి, తుమ్మల, భట్టిలకు తన జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, బరపటి వాసుదేవరావు, సీపీఐ జిల్లా కార్యదర్శిసాబీర్‌పాషా, యర్రంశెట్టి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న కొత్వాల


పాల్వంచ, ఆగస్టు 16 - ప్రభాతవార్త:



తన జన్మదినం సందర్భంగా మండలంలోని జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారిని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు దర్శించుకున్నారు. శ్రావణమాస శుక్రవారం వేళ అమ్మవారిని దర్శించుకోవడంతో ఆలయ అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక ఆశీర్వచనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న,. కాంగ్రెస్ నాయకులు గందం నరసింహారావు, కొండం పుల్లయ్య, బండపల్లి వెంకటనారాయణ, గంధం వెంగళరావు, అజ్మీరా రమేష్, గంధం సతీష్, పెండ్లి రామిరెడ్డి, బాలాజీ నాయక్, బ్రహ్మచారీ, కామాచారీ, కందుకూరి రాము, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, పైడిపల్లి మహేష్, శాంతివర్ధన్‌లు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం

పాల్వంచ, ఆగస్టు 16 - ప్రభాతవార్త:



మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి పంచామృతాబిషేకం నిర్వహించారు. ఆలయ ఈవో రజినికుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి పంచామృతాలతో అబిషేకం చేశారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించిన అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకం చేశారు. నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు జరిగాయి. భక్తులు పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## కూలీ భరోసా కింద ప్రతీ నెల రూ.10 వేలు ఇవ్వాలి




పాల్వంచ టౌన్, ఆగస్టు 16 - ప్రభాతవార్త:
వ్యవసాయ కార్మికులకు కూలీ భరోసా పథకం ఏర్పాటు చేయాలని బీకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కలకోట కాంతయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో వ్యవసాయ కారఝిక సంఘం జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం వీసంశెట్టి పూర్ణచందర్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యవసాయ కార్మికులకు కూలీ భరోసా కింద ప్రతీ నెలా రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు సంక్షేమం పాలకులకు పట్టదా అని ప్రశ్నించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకం కింద పల్లెల్లో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలకు రోజుకు రూ.500 వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీకేఎంయూ నాయకులు తాటి వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, కల్లూరి వెంకటేశ్వర్లు, రేసు ఎల్లయ్య, ఎస్‌డీ సలీం, అలవాల సీతారాంరెడ్డి, గుగులోత్ రాంచందర్, బండి నాగేశ్వరరావు, పేరాల శ్రీనివాస్, బానోత్ గోవిందు, ఊకే నారాయణ, జి.రామకృష్ణ, సుంకేపాక ధర్మ, బొర్రా కేశవులు, దారా శ్రీనివాస్, బిక్కులాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులను వెంటనే అరికట్టాలి



పాల్వంచ టౌన్, ఆగస్టు 16 - ప్రభాతవార్త:
సీజనల్ వ్యాధులను వెంటనే అరికట్టాలని పీవోడబ్ల్యూ, పీవైఎల్ నాయకులు డిమాండ్ చేశారు. పాల్వంచ ప్రరభుత్వ ఏరియా ఆస్పత్రి అధికారికి శుక్రవారం వినతి పత్రాన్ని అందించారు. సీజనల్ వ్యాధులు అరికట్టాలని కోరారు. ప్రగతిశీల యువజన సంఘం పీవైఎల్ జిల్లా కార్యదర్శి కే.రామకృష్ణ, పీవోడబ్ల్యూ పాల్వంచ డివిజన్ నాయకురాలు వగ్గెల పద్మ మాట్లాడుతూ... వర్షాకాలం సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా గ్రామాల్లో పారిశుధ్య కారర్యక్రమాలు సరిగా లేనందున వాతావరణ పరిస్థితుల వల్ల ప్రజలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారని, ప్రభుత్వ వైద్యశాలలో వైద్య పరీక్షల పరికరాలు, మందులు సరిపడా అందుబాటులో లేకపోవడంతో వైద్య సిబ్బంది కూడా జనాభాకు తగ్గట్టుగా లేనందున ప్రజలు ప్రైవేట్ వైద్యులను ఆశ్రయిస్తున్నారని అన్నారు. ఈ కొరతను తీర్చాలని, వెంటనే సిబ్బందిని, మందులను అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీలం భాస్కర్, తాటి నాగరాజు, రాయబారపు కరుణ, వెంకటేశ్వర్లు, వెంకట మహాలక్ష్మీ, స్వప్న పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై మూకదాడులు ఆపాలి

పాల్వంచ టౌన్, ఆగస్టు 16 - ప్రభాతవార్త:
బంగ్లాదేశ్‌లో జరుగుతున్న మత, రాజకీయ దారుణ మారణకాండపై మాస్‌లైన్ జిల్లా నాయకుడు నిమ్మల రాంబాబు మాట్లాడుతూ... గత వారం రోజుల నుంచి బంగ్లాదేశ్‌లో హిందువులపై, హిందూ దేవాలయాలపై మూకదాడులు, హత్యలు, అత్యాచారాలు, లూటీలు, తీవ్ర చిత్రహింసలు జరుగుతున్నాయని, ఈ హింసాకాండను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నీలం భాస్కర్‌రావు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థినిని రేప్ చేసి హత్యచేసిన వారిని బహిరంగంగా ఉరితీయాలి



కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త:
కలకత్తాలోని ఓ వైద్య కళాశాలలో పీజీ వైద్య విద్య చదువుతూ నైట్ డ్యూటీ చేస్తున్న విద్యార్థినిపై దుండగులు అత్యంత హేయంగా రేప్ చేసి హత్య చేసిన వారిని బహిరంగంగా ఉరి తీయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు డిమాండ్ చేశారు. ఎన్ని చట్టాలు వచ్చినా, ఎన్ని అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించినా ఇంకా మహిళలపై జరుగుతున్న ఈ అహంకృత, వికృత చేష్టలు నవ్య సమాజం సిగ్గుపడే పరిస్థితులు వచ్చాయని అన్నారు. వెంటనే దోషులను ఉరి శిక్ష విధించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 16 - ప్రభాతవార్త: సీఐటీయూ అనుబంధమైన తెలంగాణ ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘంజిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రేష్మ, అధ్యక్షురాలుగా జి.పద్మ, ప్రధాన కార్యదర్శిగా అరుణ, కోశాధికారిగా చంద్రలీల, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పాపారావులు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షురాలిగా ఇర్పా అనురాధ, రాము, మైమున్నీసా, సహాయ కార్యదర్శులుగా వెంకటేశ్వర్లు, సుల్తానా, రోజా, సత్యనారాయణలతో పాటు మరో 16 మందిని ఎన్నుకున్నారు.

## చైర్‌పర్సన్ ఇంట వరలక్ష్మీ వత్ర శోభ



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 16 - ప్రభాతవార్త: మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ఇంట వరలక్ష్మీ వ్రతం అత్యంత భక్తిశ్రద్ధలతో లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తీరొక్క పూలతో, పూజలు అందుకున్న అమ్మవారికి తొమ్మిది రకాల నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ముత్తైదువులకు



పసుపు కుంకుమలు అందజేశారు. శ్రావణమాసంలో వచ్చే అతి పెద్ద పండుగ వరలక్ష్మీ వ్రతం అని, శ్రావణమాసం హిందువులకు పవిత్రమైన మాసం అన్నారు. శ్రావణమాసంలో ప్రతీరోజు శుభదినమేనని, పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడే వరలక్ష్మీ వ్రతానిన ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటారని అన్నారు. తోటి ముత్తైదువులకు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు.

## హైకోర్టు జడ్జిని కలిసిన కలెక్టర్

కొత్తగూడెం, ఆగస్టు 16 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి శరత్‌ను సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జడ్జికి మొక్కను అందజేశారు.

## నేడు ఖమ్మంలో జరిగే డ్రగ్స్ వ్యతిరేక సదస్సును జయప్రదం చేయండి



మధిరరూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త: ఈనెల 17న ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే డ్రగ్స్ వ్యతిరేక జిల్లా సదస్సును జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ పిలుపునిచ్చారు. డీవైఎఫ్ఐ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సదస్సుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సమాజంలో రోజురోజుకు మాదక ద్రవ్యాల వాడకం విపరీతంగా పెరిగిపోతుందని, విద్యార్థులు, యువకులు బానిసలై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని, వీటికి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ కల్పిస్తున్న అవగాహన సదస్సులకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథులుగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, ఖమ్మం సీపీ సునీల్‌దత్, డీపీఈవో జి.నాగేంద్రరెడ్డి, డీఈవో సోమశేఖరశర్మ, డీఐఈవో రవిబాబు హాజరవుతున్నారని, యువతీయువకులు, విద్యార్థులు, ప్రముఖులు, వైద్యులు, న్యాయవాదులు, స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయసంఘాలు, టీచర్లు, లెక్చరర్లు, ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లపు గోపి, ఏడుకొండలు, బాలకృష్ణ, బాబ్జీ, నాగరాజు, స్వామి, తరుణ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టంతోకాకుండా ఇష్టంతో చదువుకోవాలి





మధిరరూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త: విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఎస్‌జేకేఎం విద్యాసంస్థల డైరెక్టర్ డి.సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మధిరలోని శ్రీనిధి డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలను కళాశాల చైర్మన్ అనిల్‌కుమార్ నెహ్రూ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా తమ తల్లిదండ్రుల ఆశయాల మేరకు మంచి ప్రవర్తనతో విద్యని కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్ రమేష్, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బుచ్చిబాబు, ఏవో సాంబ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లేబర్ ఆఫీస్‌లో దళారి వ్యవస్థను కట్టడి చేయాలి

మరిపెడ,ఆగస్టు16,ప్రభాతవార్త: బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ బోర్డును కొంతమంది దళారులు నిర్మాణ రంగంతో సంబంధం లేని వాళ్లకు అధిక డబ్బులు వసూలు చేసి కార్డులు ఇప్పిస్తున్నారని తక్షణమే తక్షణమే దళారి వ్యవస్థను కట్టడి చేయాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మరిపెడ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిల్డింగ్ రంగానికి సంబందాలు లేని వారికి లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు ఇస్తున్నారని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి దళారి వ్యవస్థకు అడ్డుకట్ట వేయాలన్నారు. బోగస్ కార్డులను రద్దుచేసి నిజమైన కార్మికులకు లబ్ధి జరిగేలా చూడాలన్నారు. ట్రేడ్ యూనియన్ రంగంతో సంబంధం ఉన్న కార్మికులు యూనియన్ లెటర్‌పాడ్, రిజిస్టర్ నెంబర్‌తో వచ్చిన వారికి మాత్రమే అర్హత కల్పించాలన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల క్లైములను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండ వీరస్వామి, నాయకులు బిక్షం, సైదులు, లక్ష్మణ్, మహేష్, నరేష్, శ్రీను, వెంకన్న, శ్రీను, రమేష్, ఉపేందర్, వెంకన్న, రమేష్, మదర్, ఉపేందర్, లింగన్న పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## మూడోరోజు స్వామి వారి పవిత్రోత్సవాలు





ఎర్రుపాలెం, ఆగస్టు 16, ప్రభాతవార్త : జమలాపురం దివ్య క్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో పవిత్రోత్స వాలు నేడు మూడో రోజుకు చేరుకున్నాయి. పవిత్ర విసర్జన, పూర్ణాహుతి మరియు చక్రస్నానంతో పవిత్రోత్స వములు ముగిసినవి. స్వామివారి ప్రాతకాల అర్చన అనంతరం యాగశాలలో స్వామివారికి అనుస్థానములు, హోమములు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామ్ చంద్ర మూర్తి, ఆలయ పర్యవేక్షకులు కే విజయ కుమారి ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, ఆలయ ముఖ్యఅర్చకులు మురళీమోహన్ శర్మ, అర్చకులు రాజీవ్ శర్మ, దేవస్థాన సిబ్బంది మరియు భక్తులు పాల్గొనడం జరిగినది. రేపు శ్రీ పద్మావతి అమ్మవారు మరియు అలివేలు మంగమ్మ వారు శాకాంబరి అవతారంతో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

## కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం



ఎర్రుపాలెం ఆగస్టు 16, ప్రభాతవార్త : మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కెటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ు ఉచిత బస్ ప్రయాణం పట్ల మహిళలను కించపరుస్తూ బస్ లలో బ్రేక్ డాన్సులు, రికార్డింగ్ డాన్స్‌లు చేయండి అంటూ అవహేళన గా మాట్లాడారు. కేటీఆర్ వైఖరిని నిరసిస్తూ కేటీఆర్ వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలని మండల కాంగ్రెస్ కార్యాలయం ఎదుట కేటీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు,. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి, బండారు నరసింహారావు, మండల సీనియర్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు, సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, మీడియా సెల్ చైర్మన్ మల్లెల లక్ష్మణరావు, కిసాన్ సెల్ అధ్యక్షులు తలుపు రెడ్డి నాగిరెడ్డి, టౌన్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, మండల యూత్ కాంగ్రెస్ అభ్యర్థి దేవరకొండ రాజీవ్ గాంధీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్‌లు కంచర్ల వెంకట నరసయ్య, యన్నం పిచ్చిరెడ్డి, గుడేటి బాబురావు,గాంధీ పదం రావూరి నాగబాబు, మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి శ్రీను, పసుపులేటి వెంకట నారాయణ, సూరంసెట్టి రాజేష్, మొట్టు కృష్ణ, వేమిరెడ్డి వెంకట రెడ్డి, మగినం నాగేశ్వరరావు, ప్రఫుల్ కుమార్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

బయ్యారం,ఆగస్టు16,ప్రభాతవార్త: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య బాధిత కుటుంబాలను పరామర్శించారు. కొత్తగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ ఆరెం నాగేశ్వర్‌రావు(60) కామెర్లతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. సింగారం-2 కాలనీలో ఇటీవల మరణించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గంగావత్ రాజన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి

**అధికారుల సమీక్షలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆర్.వి.కర్ణన్**



**ఖమ్మం, ఆగస్టు 16, ప్రభాతవార్త:**
డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర, వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమీషనర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. శుక్రవారం కమీషనర్, కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌తో కలిసి అధికారులతో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ నియంత్రణ, వైద్య ఆరోగ్యశాఖ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమీషనర్ మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాలతోపాటు, గ్రామీణ ప్రాంతాల్లోనూ డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయని, డెంగ్యూ నియంత్రణపై వైద్య ఆరోగ్యశాఖతో పాటు స్థానిక సంస్థలు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైడే కార్యక్రమాల వల్ల దోమల వృద్ధిని అరికట్టవచ్చున్నారు. పరీక్షలు పెంచాలని, పాజిటివ్ వచ్చినచో, సంబంధికులు, చుట్టుప్రక్కల నమూనాలు సేకరించడం, నియంత్రణ చర్యలు చేపట్టడం చేయాలన్నారు. ఫీవర్ సర్వే రెగ్యులర్‌గా చేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి, గ్రామాల్లో, వార్డుల్లో ఇంటింటికి తిరగడం, ప్రజల్లో అవగాహన కల్పించడం చేయాలన్నారు. నీరు నిల్వ లేకుండా చూడడం, యాంటీ లార్వా ఆపరేషన్ చేపట్టడం చేయాలన్నారు. వచ్చే 2,3 నెలలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో డెంగ్యూతో బాధపడేవారికి ఒక ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసి చికిత్స అందించాలన్నారు. వార్డులో 24గంటలు వైద్యాదికారి అందుబాటులో ఉండి, ప్రత్యేక శ్రద్ధ తీసుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సేకరించే నమూనాలు టి హబ్‌కు, ప్రైవేట్ ఆస్పత్రులు నమూనాలు ఐడిఎస్పి ల్యాబ్‌లకు పరీక్షలు చేయించాలన్నారు. ప్లేట్లేట్ కౌంట్‌పై ప్రజల్లో భయం పోగొట్టి తగు చికిత్స అందించాలన్నారు. ప్లేట్లేట్ బ్లడ్ సరిపోవునంతగా అందుబాటులో ఉండేట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో శానిటేషన్‌పై దృష్టిపెట్టాలని ఆయన తెలిపారు. కావాల్సిన మందులకు ఐడిట్ పంపాలన్నారు. మంజూరు పోస్టులు భర్తీ చేయాలన్నారు. అంతకు ముందు కమీషనర్ కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో రెఫరల్, అంబులెన్స్, డెలివరీ రిజిస్ట్రర్లను తనిఖీ చేశారు. ఇడిడిలు వివరాలు అడిగి, రెగ్యులర్‌గా పర్యవేక్షణ చేస్తున్నది అడిగారు. ల్యాబరేటరీ పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయుష్ ఓపి రోజువారి ఎంత మంది వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. డెలవరీలు పెంచాలని, గర్భిణిలకు రెగ్యులర్ చెకప్ అయ్యేలా చూడాలని, మెరుగైన సేవలు అందించి నమ్మకం పెంచాలన్నారు. వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని, సీజనల్ వ్యాదుల నియంత్రణకై పారిశుద్ద్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.

జిల్లా ప్రధాన ఆసుపత్రిఇ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమీషనర్ జిల్లా కలెక్టర్‌తో కలిసి తనిఖీ చేశారు. రేడియాలజీ కేంద్రాన్ని పరిశీలించి, ఎంత మంది టెక్నీషియన్లు ఉన్నది, ఎన్ని పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు.మామోగ్రఫీ చేపడుతున్నది ఎన్ని కేసులు చేసింది అడిగారు. పరీక్షల రిజిస్ట్రర్ పరిశీలించారు. టి హబ్ కేంద్రాన్ని పరిశీలించారు. డెంగ్యూ పరీక్షల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి రోజువారి వస్తున్న పరీక్షల శాంపిల్స్, ఏఏ పరీక్షలకు ఎక్కువగా శాంపిల్స్ వస్తున్నది, టి హబ్‌లో ఎన్ని రకాల పరీక్షలు చేపడుతున్నది, ఎంత వ్యవధిలో పరీక్షా ఫలితాలు అందజేస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం దానవాయిగూడెంలో క్షేత్ర స్థాయిలో పర్యటించి డ్రైడే కార్యచరణ చేపట్టారు. ఇంటింటికి వెళ్లి, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని, నీటి నిల్వలో దోమలు వృద్ధి చెందుతాయని, నీటి నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి ప్రజలకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాదులు రాకుండా స్థానిక సంస్థలు చర్యలు చేపట్టాలని, వ్యాదులు వచ్చిన చోట వెంటనే చికిత్స అందించి, వ్యాపించకుండా వైద్య, ఆరోగ్యశాఖ చర్యలు తీసుకోవాలి కమీషనర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం జిల్లాలో డ్రైడేను పటిష్టంగా చేపడుతున్నట్లు తెలిపారు. స్లమ్ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం, వైద్య శిభిరాలు నిర్వహిచడం చేయాలన్నారు. ప్రజల్లో సీజనల్ వ్యాదులపై అవగాహనకు విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ట, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా.మాలతి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.రాజేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్, డిటిసిఓ డా.సుబ్బారావు, ఇంచార్జ్ జెడ్పి సిఈవో నాగలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.సైదులు, డా.సీతారాం, ప్రోగ్రామ్ అధికారులు డా.చందునాయక్, డా.రామకృష్ణ, మెడికల్ సూపరింటెండెంట్ డా.కిరణ్‌కుమార్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా.కిరణ్‌కుమార్, ఆర్ఎంఓ డా.రాంబాబు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బీజాపూర్‌లో సర్వీస్ రైఫిల్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్న హెడ్‌కానిస్టేబుల్

**చర్ల, ప్రభాతవార్త :**
ఛత్తీస్‌ఘడ్, బీజాపూర్ జిల్లాలోని భైరామ్‌ఘడ్ పోలీసు స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సోనూ హప్కా తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడగా వెంటనే సహచర పోలీసు బృందం గమనించి భైరామ్‌ఘడ్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందాడు. ఈ విషయాన్ని బీజాపూర్ ఎస్పీ డా.జితేంద్రయాదవ్ దృవీకరించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని, దీనిపై విచారణ జరుగుతుందని ఎస్పీ వెల్లడించారు.

## పరిశుభ్రతపై దృష్టిపెట్టాలి

**- అంతర్గతరోడ్లు, డ్రైనేజీలకు ప్రతిపాధనలు సిద్ధం చేయాలి**
**- మణుగూరు మున్సిపాలిటీలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 16 :**



పరిశుభ్రతపై దృష్టిపెట్టాలని, అంతర్గరోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రతిపాధనలు తయారుచేసి వెంటనే అందజేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మున్సిపాలిటీలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయా వార్డుల్లో అంతర్గతరోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు. కొత్తగా డ్రైనేజీలు, అంతర్గతరోడ్ల నిర్మాణానికి వెంటనే ప్రతిపాధనలు తయారుచేసి అందజేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రతివార్డులో పారిశుధ్య పనులు చేపట్టాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, విద్యుత్ స్తంభాలు లేని చోట్ల వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, ఏఈ సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, కూచిపూడి బాబు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక మంత్రిగా చేసి తప్పుడు లెక్కలు చెబుతున్న హరీశ్‌రావు

**తెలంగాణకు బడ్జెట్‌లో నిధులు కేటాయించని కేంద్రం**
**విలేకరుల సమావేశంలో ఖమ్మం ఎంపి రఘు రామిరెడ్డి**



**సత్తుపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో గడిచిన పదేళ్ల కాలంలో పరిపాలన చేసిన కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదని తప్పుడు లెక్కలు చూపించి మోసపు మాటలతో ప్రజలను దగా చేసిందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను అందించాలని నాటి ప్రభుత్వం రూ. 19 వేల కోట్లు అంచనా వేసి, రూ. 7 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే రాష్ట్ర ఆర్దిక శాఖ మంత్రి హరీశ్‌రావు 90 శాతం పనులు పూర్తయ్యాయని, తప్పుడు లెక్కలు చెప్పడం విడ్డూరంగా ఉందని ఎంపి. రఘు రామిరెడ్డి ఆరోపించారు. ఎంపిగా తొలి సారిగా గెలిచిన తరువాత సత్తుపల్లికి తొలిసారిగా వచ్చిన ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టుకు కేటాయించిన అంచనా వ్యయంలో రూ 7 వేల కోట్లు ఖర్చు పెట్టి 40 శాతం పనులు పూర్తి కాగా, 90 శాతం పనులు పూర్తయ్యాయని ఆర్దికశాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు తప్పుడు లెక్కలు చెప్పి ప్రజలను తప్పు దోవ పట్టించే విధంగా మోస పూరిత మాటలతో పదేళ్లు కాలం గడిపారని,ఎంపి రఘురామిఎడ్డి ద్వజమెత్తారు. కొత్తగూడెం ఎయిర్‌పోర్టు కోసం , అదే విధంగా రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటు కోసం రాజ్య సభ సభ్యులు రేణుకా చౌదరి ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తానని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఏర్పాటైన తరువాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు నెలల కాలంలోనే ఇచ్చిన హామీలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని పదేళ్ల కాలంలో కేసీఆర్ పాలనలో చేయలేనటువంటి పనులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న పనులకు ప్రజలు మెచ్చుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను చూసి ఓర్వలేక కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో ఉండి హరీశ్‌రావు,కేటీఆర్‌లతో విమర్శలు చేయిస్తున్నారని, ఇది రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలో తనకు ఎక్కువ మెజార్టీ ఓట్లు వేసి గెలిపించిన ఈ నియోజకవర్గ అభివృద్ధికి నా ఎంపి నిధుల నుండి అత్యధికంగా కేటాయిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. మహిళల పట్ల రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ కించపరిచే విధంగా మాట్లాడ్డాన్ని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ తీవ్ర ఆక్షేపణ వెల్లబుచ్చారు. ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సులు ఏర్పాటు చేయగా, వెల్లుల్లి పాయలు, ఉల్లి పాయ పొట్లు , డ్యాన్స్‌లు, చేస్తున్నారని అంటూ మహిళలను కించ పరచడం పట్ల కేటీఆర్ తీరుపై ఎమ్మెల్యే డా. రాఘమయి మండి పడ్డారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఎంపి రఘురామిరెడ్డికి జిల్లాలోనే అత్యధికంగా 20 ఓట్లు మెజార్టీ వేసి గెలిపించిన సత్తుపల్లి నియోజకవర్గానికి ఎక్కువ నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా .మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు మరియు రాష్ట్ర ఐడిసి చైర్మన్ మువ్వా విజయ్ బాబులు ఎంపి. రఘురామిరెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, బి. సుబ్బారెడ్డి, ఉడతనేని అప్పారావు, జక్కుల ప్రభాకర్, కౌన్సిలర్ కంటె నాగలక్ష్మి, ఇమ్మినేని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైద్యసేవలు బంద్



### ఖమ్మంలో నేడు వైద్యుల నిరసన ప్రదర్శన

**ఖమ్మం,ఆగస్టు 16, ప్రభాతవార్త:** ఈనెల 9న కలకత్తాలో డాక్టర్ మీద జరిగిన పాశవిక హత్యాకాండకు నిరసనగా శనివారం ప్రయివేటు వైద్యశాలల్లో ఓపి సేవలు నిలిపివేస్తున్నట్లు ఐఎంఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంభంపాటి నారాయణరావు, కాసుకుర్తి జగదీష్‌బాబులు ఒక ప్రకటనలో తెలిపారు. దేశ వ్యాప్త ఓపిల సేవలు నిలుపుదలకు నేషనల్ ఐఎంఏ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఓపి సేవల నిలిపివేతతో పాటు ఖమ్మంలోని పెవిలియన్ గ్రౌండ్ నుండి ఉదయం 10గంటలకు నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. సమాజ హితం కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కలకత్తా ఘటనను ఒక వైద్యురాలి పైన దాడిలా కాకుండా ఒక స్త్రీ మూర్తిపై జరిగిన దాడిలా చూడాలని కోరారు. ఈ ఘటనకు సంబంధించి దోషులందరిని శిక్షించేవరకు ఈ పోరాటం ఆగదని వారు పేర్కొన్నారు. శనివారం అన్ని ప్రవైటు వైద్యశాలలో ఓపి సేవలు నిలిపివేస్తున్నందువల్ల అత్యవసరమైతే తప్ప ఆసుపత్రులకు రావద్దని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## నరసింహస్వామి దేవాలయంలో వైభవంగా వరలక్ష్మీవ్రతం

### పూజల్లో పాల్గొన్న మహిళా భక్తులు

**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** శ్రావణమాసంలో పౌర్ణమికి ముందుకు శుక్లపక్షం రోజున వచ్చిన రెండవ శుక్రవారం రోజున మహిళలు వైభవంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. సౌభాగ్యం వెల్లివిరియాలని, కుటుంబ సభ్యులు ఆయురోగ్యాలతో జీవించాలని కోరుతూ అమ్మవారికి ప్రత్యేకంగా మొక్కలు చెల్లించారు. సాంప్రదాయ దుస్తుల్లో మహిళలు తమ గృహంలో ప్రత్యేక పీఠంపై అమ్మవారిని ఆవాహనం చేసి ధూప దీప నైవేద్యాలతో బంగారు అభరణాలతో లక్ష్మీపూజలు నిర్వహించారు. ముత్తైదువులను తమ గృహాలకు ఆహ్వానించి వారికి వాయానాలు సమర్పించి అమ్మవారి దీవెనలు పొందారు. మహిళల్లో సమైక్యతను పెంపొందించడానికి వరలక్ష్మి వ్రతం పూజలు దోహదపడుతున్నాయి. ఖమ్మంనగరంలోని నరసింహాస్వామి గుట్ట ఆలయంలో లక్ష్మీదేవి అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకొని పూజ ద్రవ్యాలతో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. నగరంలోని గుంటు మల్లేశ్వరస్వామి ఆలయం, గుట్టల బజార్, కన్యకా పరమేశ్వరాలయం, వరప్రదాత శిరిడి సాయి మందిరం, కమాన్‌బజార్ వెంకటేశ్వరస్వామి ఆలయం, రామాలయాలు, అమ్మవారి ఆలయాల్లో భక్తులు విశేష పూజల్లో పాల్గొని అమ్మవారి దీవెనలు పొందారు.

## అసెంబ్లీలో న్యాయవాద రక్షణ చట్టం బిల్లు పెట్టాలి

**ఖమ్మం లీగల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** అసెంబ్లీలో న్యాయవాద రక్షణ చట్టం బిల్లును ప్రవేశపెట్టాలని రాష్ట్రంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి, 2019 తర్వాత నమోదైన యువ న్యాయవాదులు హెల్త్‌కార్డులు ఇవ్వాలని, ఆరోగ్య భీమా పరిమితి రూ. 2లక్షల నుండి రూ. 5లక్షలకు పెంచాలని, స్టేట్ నోటరీల నోటిఫికేషన్ జారీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆసుపత్రుల సౌకర్యం కల్పించాలని కోరుతూ లా సెక్రటరీ అయిన రెండ్ల తిరుపతికి శ్రీకారం సెక్రటేరియట్‌లో న్యాయవాదులు తాళ్లూరి దిలీప్, గొల్లపూడి రామారావు, కొండపల్లి శ్రీనివాస్‌చౌదరి వినతిపత్రం అందజేశారు.

## యస్‌బిఐటి విద్యార్థికి కలెక్టర్ ప్రశంసలు



**ఖమ్మం,ఆగస్టు 16, ప్రభాతవార్త:** సమాజంలో విప్లవాత్మక మార్పులన్నీ సృజనాత్మకతతోనే సాధ్యమయ్యాయని యస్‌బిఐటి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంకగా నిర్వహించిన ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో తమ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్ధి శివ కౌషిక్ ఆలోచనకు కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ ద్వారా ప్రశంసాపత్రం అందుకున్నారని వారు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తమ విద్యార్ధి శివ కౌషిక్ ప్రశంసలు పొందటం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. దాత్రి అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం వారి తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆలోచనలను ఆహ్వానించగా శివ కౌషిక్ పంపిన ప్రతిపాదన ఎంపిక అయిందని వారు తెలిపారు. విద్యార్ధిని అభినందించిన వాటిలో కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రాజ్ కుమార్, ఇన్నోవేషన్ సెల్ ఇంచార్జ్ శ్రీనివాసరావు, స్ఫూర్తి వైస్ ప్రిన్సిపల్, అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ. వి. వి. శివ ప్రసాద్, ప్రవీణ్‌కుమార్, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## విడిఓస్ కాలనీ రెజొనెన్స్ ఇన్‌ఫో పాఠశాలలో వరలక్ష్మి వ్రతం



**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 16, ప్రభాతవార్త:** క్షీర సాగరంలో పుట్టి, వైకుంఠాన మెట్టి, అమృతక రిశాబ్ది నుండి అనంతకోటి చంద్రకాం తులతో అవతరించిన దేవి శ్రీ మహాలక్ష్మి అమ్మ వారిని ఈ శ్రావణమాసంలో రెండవ శుక్ర వారం వరలక్ష్మి వ్రతంగా పూజించుకుం టాం. ఈ వ్రత వేడుకను స్థానిక విడిఓస్ కాలనీలో రెజొనెన్స్ ఇన్‌ఫో పాఠశాలలో అత్యంత భక్తి, శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో పుణ్య వ్రతాన్ని ఆచరించారు. ముందుగా ఒక మండపాన్ని ఏర్పాటు చేసి, మండపం పైన బియ్యం పిండి తో ముగ్గు వేసి శ్రీలక్ష్మి దేవి పటాన్ని ఉంచి, కలశాన్ని ఏర్పాటు చేశారు. పూజా సామా గ్రినంతా సిద్ధం చేసుకొని అమ్మవారిని షోడ శోపచారాలతో పూజించారు. తొమ్మిది పోగులు తోరమును చేతికి కట్టుకున్నారు. ప్రదిక్షణ నమ స్కారాలు చేశారు. చిన్నారులకు వరలక్ష్మి వ్రత ఔన్నత్యం, దాని మహత్యం గురించి పాఠశాల డైరెక్టర్ నీలిమ చిన్నారులకు వివరిస్తూ మన సంస్కృతి, సంప్రదాయాలలో భాగమైన వేడు కల్లో స్త్రీలు మాత్రమే ప్రత్యే కంగా నిర్వహించే వేడుక శ్రీ వరలక్ష్మి వ్రతమని తెలిపారు. అమ్మ వారి అనురాగాన్ని, అను గ్రహాన్ని విద్యార్థి నులకు అందించటం కోసం పాఠశాలలో నిర్వహిం చామని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ నీలిమ పూజలో పాల్గొని విద్యార్ధులకు మన సంస్కృతి విలువలను తెలపడానికి, ము ఖ్యంగా స్త్రీలకు మాత్రమే పరిమితమైన వర లక్ష్మి వ్రతం లాంటి వేడుకను చిన్నారులకు ఆచరించి చూపుటకు నిర్వహించిట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ఆర్. వి. నాగేం ద్రకుమార్, కె. శ్రీధర్‌రావు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయ, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా వరలక్ష్మివ్రతం

### -భక్తి ప్రపత్తులతో అమ్మవారికి పూజలు

**ఖమ్మంకల్చరల్ ఆగస్టు16 ప్రభాతవార్త**



తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే వరలక్ష్మివ్రతాన్ని మహిళలు శుక్రవారం నాడు ఖమ్మం పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ వరలక్ష్మివ్రతం మహిళలకు మంగళప్రదమైందీ, శుభదాయకమైందీ. శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మివ్రతం జరుపడం అనావాయితీ .ముత్తయిదువులందరూ ఈ నోమును భక్తిశ్రద్ధలతో నోచుకున్నారు. వరలక్ష్మిదేవి, స్త్రీలకు సకలసంపదలూ ప్రసాదిస్తుందని విశ్వసిస్తారు. పూజ కార్యక్రమం అనంతరం సాయంత్రం ఇరుగు ,పొరుగు ముత్తయిదువులను పేరంటానికి పిలిచి కాళ్ళకు పసుపు రాసి ,నుదుట కుంకుమను పెట్టి నానబోసిన సెనగలతో పాటు తాంబూలం ఇచ్చి అక్షింతలు ఇచ్చి నమస్కరించి ఆశీర్వాం పొందారు. ఈ వత్రాన్ని భక్తిప్రపత్తులతో మహిళలు తమ గృహాలలో నిర ్వహించుకున్నారు. ఖమ్మం పట్టణంలోని వాసవీకన్యకపరమేశ్వరి దేవాలయం, బ్రమరంబ సమేత గుంటుమల్లేశ్వరస్వామి దేవాలయం, వేంకటేశ్వరస్వామి ,అరుణచల కనకదుర్గా దేవాలయం, లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం తదితర దేవాలయాలలో ప్రత్యేక పూజలు జరిపారు.

## కోల్‌కత్తాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారాన్ని ఖండించిన పేరం మల్లయ్య

**ఖమ్మం, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



పశ్చిమ బెంగాల్ రాజదాని కోల్‌కత్తాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం హత్య వ్యవహారం యువ వైద్యురాలు శవమై కనిపించింది. ఈ కేసులో సాక్షాదారాలు తారుమారు చేయడానికి అర్ధరాత్రి ఆర్జీ కార్ మెడికల్ కాలేజీ హాస్పిటల్లో దుండగులు వీరంగం సృష్టించారు. ఆస్పత్రి ప్రాంగణంలో చోరబడి నర్స్‌లను పోలీసు సిబ్బందిని ఇనుపరాడ్లతో వార్డు ద్వంసం చేశారు. హత్యకేసులో ఆధారాలు చెరిపేందుకు ప్రయత్నించారు. దుండగులు సిసి కెమెరాలు పగలగొట్టారు. మెడికల్ కాలేజి, వైద్యరాలని అత్యాచారం చేసిన దుండగులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని మాల మాహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




## సీసీరోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 16 :



మండలంలోని సమితిసింగారం గ్రామపంచాయతీ పరిధిలో సుమారు రూ.8లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన 8సీసీరోడ్లను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏఈ రామారావు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, శివసైదులు, కూచిపూడి బాబు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 16 :



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు మణుగూరు, అశ్వాపురం మండలాలకు చెందిన లబ్ధిదారులకు రూ.2.92లక్షల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మణుగూరు, అశ్వాపురం మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు ఇఫ్టూ వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 16 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్డీ నాసర్‌పాష, ఎ.మంగీలాల్, వెంకటనారాయణ, గురుమూర్తి, బావ్‌సింగ్, రామకృష్ణ, సాంబ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బోగె చందర్‌రావు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 16 :



భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బోగె చందర్‌రావును నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షులు కేవీ.రంగాకిరణ్ శుక్రవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోగే చందర్‌రావు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించినందుకు ప్రత్యేకంగా జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు రాజమౌళి, ముస్కు శ్రీనివాసరెడ్డి, ఐలయ్య, ముత్యాల వెంకటేశ్వర్లు, పున్నం భిక్షపతి, మీసాల దుర్గారావు, ఈసాల వెంకటేశ్వర్లు, కృష్ణవేణి, లింగంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కళ్యాణ మండపం నందు సామూహిక శ్రీ వరలక్ష్మీ వ్రతం

నర్సంపేట,ఆగస్టు 16, ప్రభాతవార్త

శ్రావణ మాస రెండో శుక్రవారం వరలక్ష్మీ శుక్రవారం సందర్భంగా నర్సంపేట వాసవి కళ్యాణ మండపం నందు మండల సంఘం వారి ఆధ్వర్యంలో సామూహిక శ్రీ వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు.మండల కమిటీ అధ్యక్షులు శింగిరికొండ మాధవశంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పబ్బా రమేష్, వంగటి గోవర్ధన్, వేముల రాజు, గరేపల్లి శ్రీనివాస్, దొడ్డ రవీందర్, వాసవి మహిళా విభాగ్ అధ్యక్షులు శింగిరికొండ రజిని, కోశాధికారి ఇమ్మడి పద్మ మరియు ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన నర్సంపేట పిసిసి సభ్యులు

నెక్కొండ, ఆగస్టు 16, ప్రభాతవార్త

ఇండ్ల కొమురమ్మ మృతదేహాన్ని నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి సందర్శించి నివాళి అర్పించారు.నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇండ్ల రవి తల్లి ఇండ్ల కొమురమ్మ అనారోగ్యంతో మృతిచెందడంతో మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, న్యాయవాది బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడిడ సుధాకర్ రెడ్డి, ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల నాయకులు తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త

గురువారం కేటీఆర్ మహిళలపై అనుచిత వాఖ్యలు చేయడం జరిగింది. మహిళల్లోకాన్ని అవమాన పరచడం జరిగింది కాబట్టి శుక్రవారం రాష్ట్ర మహిళా లోకం మొత్తం కేటీఆర్ తీరుపై నిరసన తెలపడం జరిగింది.అందులో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం నర్సంపేట మహిళా మణులు కేటీఆర్ తీరుపై మండిపడ్డారు.ఇందులో భాగంగా శుక్రవారం నర్సంపేటలో నిరసన తెలిచజేశారు.ఇందులో భాగంగా కేటీఆర్ తీరుపై వరంగల్ జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ కేటీఆర్ వెంటనే మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పార్వతమ్మ, మహిళా నాయకులు అడేపు రమాదేవి, నూనె పద్మ, పద్మాభాయి, మహిళా నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మహిళా సంక్షేమానికి పెద్దపీట

**కేటీఆర్ ఓ సంస్కార హీనుడు**

**మహిళలపై అనుచిత వ్యాఖ్యలతో వక్రబుద్ధి బట్ట బయలు**

**జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య**

**కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:



మహిళా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని కేటీఆర్ తీరు ఓ సంస్కార హీనున్ని తలపిస్తోందని జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మండిపడ్డారు. మహిళలపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది ఏండ్లు అధికార మదంతో ఉండి ఇవాళ అధికారం లేకపోయే సరికి కేటీఆర్‌కు పిచ్చి ఎక్కినట్లు ఉంది అని ఎద్దేవా చేశారు. మహిళలకు ఫ్రీ బస్ అవకాశం కల్పిస్తే వారు ఆర్థికంగా, సామాజికంగా గౌరవంగా జీవిస్తుంటే ఫ్రీబస్‌లో డ్యాన్స్‌లు వేయండి అంటూ అవహేళన చేయడం మహిళల పట్ల కేటీఆర్‌కు ఉన్న గౌరవం ఏంటిదో అర్థమవుతుందని అన్నారు. ఆడవాళ్లను కించపరిచే విధంగా బ్రేక్ డాన్సులు చేసుకోండి అనడం మహిళల పట్ల కేటీఆర్‌కు ఉన్న చిన్నచూపుకు నిదర్శనం అని అన్నారు. గత పది సంవత్సరాలు హైదరాబాద్‌లో క్లబ్బులు, పబ్బులు, బ్రేక్ డాన్సులు ఎంకరేజ్ చేసిన చరిత్ర మీది అని అన్నారు. మహిళలు ఆర్థికగా ఎదగాలని మహిళల కోసం సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నామని అందులో భాగంగా పేద మహిళలకు రవాణా భారాన్ని తగ్గించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నాం. శ్రమ జీవులు, శ్రామిక మహిళలు ప్రయాణ సమయంలో సమయం వృదా చేయకుండా ఏదో పని చేసుకుంటే తప్పేంటి అని ప్రశ్నించారు. బేషరతుగా మహిళా సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మైనారిటీ, సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బాలగంగాధర్ తిలక్, రఘునాథపాలెం మండల అధ్యక్షులు భూక్య బాలాజీ నాయక్, మందపల్లి నాగమణి, ప్రతిభరెడ్డి, వాసిం, మహమ్మద్, ముజాహిద్దీన్, భూక్య సురేష్, పుల్లారెడ్డి, హరికారెడ్డి, సుజాత, భవాని, దామా స్వరూప, వేజండ్ల సాయి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాంక్యా తండాలో ప్రబలిన విషజ్వరాలు

**- తక్షణమే వైద్య శిబిరం ఏర్పాటు**

రఘునాథపాలెం, ఆగస్టు 16, ప్రభాతవార్త :

రాంక్యా తండాలో ప్రబలిన విషజ్వరాలు తక్షణమే వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. దీంతోవైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. జ్వరాల బారినపడి ఇబ్బందులు పడుతున్న రోగులను గుర్తించి వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది డాక్టర్ సాహితి ఏఎన్ఎం నాగమణి బృందం గ్రామంలో ఇంటింటా సందర్శించి ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితంగా అందచేశారు. తండాలో తాత్కాలికంగా వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేసి వైద్యాధికారులు ముందస్తుగా గుర్తించి విషజ్వరాల సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లి అప్రమత్తం కావడంతో తండా వాసులకు కొంత ఉపశమనం కలిగింది. రాంక్యాతండాకు చెందిన పివైఎల్ జిల్లా అధ్యక్షుడు జాటోత్ ప్రేమ్‌సింగ్, పివోడబ్ల్యూ డివిజన్ అధ్యక్షురాలు ఇస్లావత్ స్వాతి, పివైఎల్ మండల కార్యదర్శి ఇస్లావత్ రమేష్ నాయకులు రవి, జైబాబుసింగ్, కె.బుజ్జి, బి.రవి, వైద్య శిబిరం ఏర్పాటుకు చొరవతీసుకొని సహకరించారు.

## ప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు

రఘునాథపాలెం ఆగస్టు 16, ప్రభాతవార్త :

రఘునాథపాలెం మండల పరిషత్ పరిధిలోని వివిధ శాఖల్లో పనిచేస్తు విధి నిర్వహణలో సమర్థవంతంగా పనిచేసిన నలుగురు ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందచేశారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సమక్షంలో యంపిడివో వనపర్తి అశోక్‌కుమార్, ఉపాధి ఎపివో కాసర్ల పద్మయ్యనాయుడు ఈర్లపుడి ప్రత్యేక అధికారిణి రూన్సీ విజయలక్ష్మీ, పంచాయితీ కార్యదర్శి రాళ్లబండి నీరజలకు బహుకరించారు.



# కాంట్రాక్టు కార్మికుల పని భారం, తగ్గించాలి

ఇల్లందు, ఆగస్టు 16, (ప్రభాతవార్త) : ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న పేషంట్ కేర్, స్వీపర్స్, సెక్యూరిటీ గార్డ్స్, ఎక్స్రే విభాగం, లో రెక్కలు ముక్కలు చేసుకొని పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పని భారం తగ్గించాలని ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంస్థ ఐఎఫ్టియు, జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు మల్లెల వెంకటేశ్వర్లు పాయం వెంకన్న అన్నారు ఇల్లందులో సోమవారం ప్రభుత్వ వైద్యశాల కాంట్రాక్టు కార్మికుల సమావేశం జరిగిందన్నారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ 10, మంది స్వీపర్లు పనిచేయాల్సిన వైద్యశాలలో, నలుగురి



జీతంతో 8 మంది స్వీపర్లను, పని చేయించుకుంటూ నామమాత్రపు వేతనాలు ఇస్తున్నారన్నరని ఆవేదన వ్యక్తం చేశారు. పేషెంట్ కేర్ విభాగం సెక్యూరిటీ విభాగం, ఎక్స రే తదితర సెక్షన్లలో పనిచేస్తున్న కార్మికులకు పని భారం ఎక్కువ జీతంతక్కువగా ఈ గీతలు కూడా నెలకు రావడంలేదని ఆరోపించారు యూనియన్ ఒత్తిడి చేయటంతో, ఐదు నెలల జీతాలకి ఒక్క నెల జీతం వేయడం వల్ల అప్పుల వాళ్లకు జీతాలు పడ్డాయని తెలిసి ఇంటిముందుకు వచ్చి అప్పు కడతావా లేదా ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు తెలిపారు ఒకపక్క పని భారంతో కార్మికుల సతమాతమవుతున్నారని అన్నారు. కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ బిల్లులను చెల్లించి, ప్రతి నెల కార్మికులకు జీతాలు ఇచ్చే విధంగా చూడాలని కోరారు. పని భారంతో ఇబ్బంది పడుతున్న సెక్షన్లలో సిబ్బందిని పెంచే విధంగా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ యు ఇలనందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న పాల్గొన్నారు.

## వైద్యవిద్యార్థినిపై సామూహిక అత్యాచారంచేసిన వారిని కఠినంగా శిక్షించాలి



ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త): కలకత్తాలో వైద్యవిద్యార్థినిపై సామూహిక అత్యాచారం చేసి హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని పీవోడబ్ల్యూ మాజీ రాష్ట్ర కార్యదర్శి చంద్ర అరుణ, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాయిని రాజు, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి అజయ్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి పృథ్వీ డిమాండ్ చేశారు. ఇల్లెందులో శుక్రవారం యుజన, విద్యార్థి, మహిళా సంఘాల ఆధ్వర్యంలో అత్యాచార సంఘటనలను నిరసిస్తూ అత్యాచార భూతాన్ని దగ్ధం చేశారు. పాలకుల నిర్లక్ష్యంవల్లే రాష్ట్రంలో, దేశంలో అత్యాచారాలు, హత్యలు మితిమీరిపోతున్నాయన్నారు. మహిళలు తాము చేసే పని ప్రదేశాలలో, నిర్మానుష్య ప్రాంతాలలో చివరకు రద్దీగా ఉండే బస్సులలో సైతం ఎప్పుడు ఏం జరుగుతుందోనని అభద్రతాభావంతో వనికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు బానిసలై విచక్షణారహితంగా వ్యవహరిస్తూ అత్యాచార సంఘటలకు పాల్పడుతున్నారని ఐనప్పటికీ మత్తు పదార్థాల నిర్మూలనకు చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. కలకత్తాలో జరిగిన సంఘటన నేపథ్యంలో విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని నిందితులకు కఠినశిక్ష వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుర్ర వెంకన్న, అజ్మీర బిచ్చ, ఎదళ్లపల్లి సావిత్రి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## నూతన గని మేనేజర్ శ్యాంప్రసాద్‌కు సత్కారం

రుద్రంపూర్, ఆగస్టు 16 - (ప్రభాతవార్త):



సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే గని మేనేజర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్యాంప్రసాద్‌ను క్రెడిట్ సొసైటీ డైరెక్టర్లు పూల బొకే ఇచ్చి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ... ఏడు కోట్ల టర్నోవర్‌తో నడుస్తున్న సొసైటీ, డిపాజిట్ దారుడికి 10 శాతం వడ్డీ చెల్లిస్తూ, అవసరం నిమిత్తం లోన్ తీసుకున్న దారుడికి 11 శాతానికి ఇస్తూ ఒక్క శాతం ప్రాఫిట్‌తో మంచి లాభాలతో నడుస్తుందని అన్నారు. మూడున్నర లక్షలు, ఐదు లక్షల రూపాయల లోను ఇస్తున్నామని అన్నారు. ప్రతీ రెండు సంవత్సరాలకు వచ్చిన లాభాలతో సభ్యులకు పెద్ద మొత్తంలో ఆర్టికల్స్ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ముందు కూడా కొత్త మేనేజర్ సొసైటీ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టి మరింత లాభాలతో నడిపించాలని, ఎందుకు సొసైటీ డైరెక్టర్లు అందరూ కూడా పూర్తి సహకారం అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ అజయ్‌బాబు, డైరెక్టర్లు చిలుకు రాజయ్య, విజయగిరి శ్రీనివాస్, గడప రాజయ్య, సైమన్, సకినాల సమ్మయ్య, రామకృష్ణ, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## ఏసీపీని కలిసిన జిల్లా నేత ఇమ్మడి



ఇల్లందు, ఆగస్టు 16, (ప్రభాతవార్త) : ఖమ్మం రూరల్ ఏసీపీ బి. తిరుపతిరెడ్డి ని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు శుక్రవారం కారేపల్లి పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ విషయంలోనూ, అదేవిధంగా యువతను తప్పుదారి పట్టిస్తున్న డ్రగ్స్ నిర్మూలను విషయంలో నూ ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐ బి. తిరుపతిరెడ్డి, ఎస్ ఐ ఎన్, రాజారామ్ లు పాల్గొనగా, ఏసీపీని కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ సంతోష్, దేగల ఉపేందర్, తొగర శ్రీను ఉన్నారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి

ఇల్లందు, ఆగస్టు 16, (ప్రభాతవార్త) :



సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎన్ రాజారామ్ సూచించారు. కారేపల్లి పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీని అదనుగా తీసుకొని, సైబర్ నేరస్తులు బ్యాంకుల పేరుతో, వాట్సాప్ ప్రొఫైల్ ఫోటోలో బ్యాంకు లోగోలతో వాట్సాప్లో బ్లూ కలర్ లో కొన్ని మోసపూరితమైన లింకులు పంపి, మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. అటువంటి వారి పట్ల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ళు పంపిన లింకులు టచ్ చేయవద్దన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

ఇల్లందు ఆగస్టు 16,, (ప్రభాతవార్త) :



వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆదేశానుసారం వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ శ్రీను బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం శుక్రవారం వితరణగా అందజేశారు విశ్వనాథ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నునావత్ శ్రీను తల్లి ఇటీవల మృతి చెందగా దశదినకర్మలకు 50 కేజీల బియ్యం ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కే సైదులు గుగులోతు రాజేందర్ ఇమ్మడి గురు ప్రసాద్ దమ్మాలపాటి రాంబాబు అంబడిపూడి శ్రీను బొక్కల తండా కాంగ్రెస్ నాయకులు హథిరాం తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఏజెన్సీ ప్రాంతాలకు నీళ్ళను మళ్ళించాలి



ఇల్లెందు, ఆగస్టు 16 (ప్రభాతవార్త).. సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఏజెన్సీ ప్రాంతాలకు మళ్ళించాలని న్యూడెమొక్రసీ నాయకులు ఆవునూరి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాడు నేడు మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు ఏజెన్సీ ప్రాంతాలకు నీళ్ళు ఇవ్వకుండా చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా రోళ్లపాడు చెరువును రిజార్వయర్‌గా, బయ్యారం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు నాగేశ్వర్‌రావు, సారంగపాణి, ప్రసాద్, కోటమ్మ, నర్సింహారావు, సంతు, సామేల్ తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి నిధులేవి



ఇల్లెందు, ఆగస్టు 16, (ప్రభాతవార్త) : వైరా బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి వైరా నియోజకవర్గానికి ప్రకటించిన నిధులేవి అని బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కే గౌసుద్దీన్ ప్రశ్నించారు. కారేపల్లి మండల కేంద్రంలో శుక్రవాం ఆయన మాట్లాడుతూ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా కాంగ్రెస్ పాలన ఉందని అన్నారు. వైరా సభలో సీఎం నియోజకవర్గానికి వరాల జల్లులు కురిపిస్తారని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైరా నియోజకవర్గంలో మరీ ముఖ్యంగా కారేపల్లి మండలం చాలా వెనుకబడిన గిరిజన మండలం అని, ఈ మండలానికి తగినన్ని నిధులు కేటాయించకపోవడం శోచనీయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లు ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదని ఆయన విమర్శించారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలిచిన వైరా నియోజకవర్గంలో అధిక నిధుల కేటాయించాలని గౌసుద్దీన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మాజీ సర్పంచ్ మణికొండ నాగేశ్వరరావు, ఖలీల్ ఉల్లా ఖాన్, సద్దాం, ఫిరోజ్, దివ్యాంగుల సంఘం నేత కొణిదెల కృష్ణ పాల్గొన్నారు.

## భీక్య తండాలో ఉయ్యాల ఊపే కార్యక్రమం

ఇల్లెందు, ఆగస్టు 16,, (ప్రభాతవార్త) : కారేపల్లి మండల పరిధిలోని భీక్య తండా గ్రామంలో తీజ్ వేడుకలను గిరిజనులు ఘనంగా జరుపుకుంటున్నారు. తీజ్ మండపం వద్ద రాత్రి వేళల్లో నృత్యాలు చేస్తూ సందడిగా గడుపుతున్నారు. తీజ్ వేడుకల్లో భాగంగా శుక్రవారం చెట్టుకు తాళ్లను కట్టి ఉయ్యాల వేసి గ్రామంలో ఉన్న మహిళలను, మగవాళ్ళు ఉయ్యాలను ఊపుకుంటూ సరదాగా గిరిజన పాటలు పాడుతూ సంతోష వాతావరణం నెలకొంటుంది. శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు తీజ్ ఉత్సవాలను తండాల్లో ఘనంగా జరుపుకుంటున్నారు ప్రత్యేక పూజల నడుమ ఉత్సవాలను ప్రారంభించారు. పెళ్లికాని యువతులు తమ జీవితాల్లో కొత్త మలుపులు వచ్చేలా అన్ని శుభకార్యాలు జరిగేలా ఆరాధ్య దైవాన్ని ప్రార్థిస్తూ ఈ వేడుకలను ప్రారంభిస్తారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ తీజ్ ఉత్సవాల్లో యువతులు ఉపవాస దీక్షల నడుమ భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకుంటారు.

# ఏ సమస్య ఉన్నా నేరుగా తెలపండి:ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త:*

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలో ఆయన మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా సుడిగాలి పర్యటన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మండలంలోని లబ్దిదారులకు మంజూరి కాబడిన 2వ విడత కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను, సిఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా వారి ఇళ్ళకు వెళ్ళి అందజేశారు. మండలంలోని నాచారం, పట్వారిగూడెం, గండుగులపల్లి, గొల్లగూడెం, రాచూరుపల్లి, దమ్మపేట తదితర ప్రాంతాల్లోని లబ్దిదారుల గృహాలకు వెళ్ళిన



మండల అధికారులు, నాయకులతో కలిసి చెక్కులను అందజేశారు. ఈ క్రమంలో జారెకు ప్రతీ గ్రామంలో ఘన స్వాగతం లభించగా ప్రతీ ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన జారె వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్నా తెలపాలని పేర్కొన్నారు.



ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సోయం ప్రసాద్, కొయ్యల అచ్యుతరావు, మండల అధికారులు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణాను అరికట్టడంలో జిల్లా పోలీసుల పనితీరు భేష్

*కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:*

గంజాయి అక్రమ రవాణాను అరికట్టడంలో జిల్లా పోలీసులు పనితీరు భేష్ అని మల్టీజోన్1 ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. హేమచంద్రాపురంలోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీసు అధికారులతో ఆయన సమీక్షించారు. ముందుగా సమావేశానికి విచ్చేసిన ఐజీపీకి జిల్లా ఎస్పి రోహిత్‌రాజు మొక్కను అందజేశారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసుల పనితీరును, నిషేదిత మావోయిస్టుల కదలికల పట్ల ప్రస్తుత స్థితిగతులను ఎస్పీ వివరించారు. అనంతరం ఐజీపీ మాట్లాడుతూ... జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ




వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. వారు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా చూడాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడంలో జిల్లా పోలీసుల పనితీరు ప్రశంసనీయమని అన్నారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్,



భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్, ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను, పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, ఏవో జయరాజు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ఇంటింటా... వరలక్ష్మీ వ్రతం

## - వాయినాలు ఇచ్చిపుచ్చుకున్న మహిళలు

*కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త:*

ఇంటింటా లక్ష్మీ కళకళలాడింది... శ్రావణమాసంలో రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రత







వేడుకలను జిల్లా వ్యాప్తంగా మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఇచ్చుకుంటిన్నమ్మ వాయినం... పుచ్చుకుంటినమ్మ వాయినం అంటూ ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు. ప్రతీ ఇంట్లో వరలక్ష్మీ దేవిని ప్రతిష్టించుకొని తొమ్మిది రకాల నైవేద్యాలు, తీరొక్క పూలతో అలంకరించు



కున్నారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించుకొని కుంకుమ పూజలు చేశారు. చుట్టుపక్కల ఉంటే ముత్తైదువులను పిలుపుచుకొని వారికి



వాయినాలు ఇచ్చారు. ప్రసాదాన్ని అందించారు. అదే విధంగా పెద్దల నుంచి ఆశీర్వచనాలు స్వీకరించారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి

*మహబూబాబాద్,ఆగస్టు16,ప్రభాతవార్త*

ప్రాథమిక పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని మల్టిజోన్ 1 ఐజి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాకు వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ వారికి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలుకగా సాయుధ బలగాలు గౌరవ వందనం అందించారు. ఈ సందర్భంగా జిల పనితీరును, మావోయిస్టుల కదలికల పట్ల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని, కన్విక్షన్ రేట్‌ను పెంచాలన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

# పేటలో హిందువుల నిరసన ర్యాలీ



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త:*

బంగ్లాదేశ్‌లో హిందువుల జరుగుతున్న దాడులకు నిరసనగా మండల కేంద్రం అశ్వారావుపేటలో హిందు సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక శ్రీశ్రీ కల్యాణ మండపం నుండి రెవెన్యూ కార్యాలయం వరకూ జై శ్రీరామ్ నినాదాలతో హిందు సంఘాలు ప్రదర్శన జరిపారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈమేరకు నాయకులు మాట్లాడుతూ రిజర్వేషన్‌లపై బంగ్లాదేశ్‌లో చెలరేగిన అల్లర్లు మతం రంగు పులుముకొని హిందువులపై, హిందు దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయన్నారు. తక్షణమే ఈ దాడులు ఆపాలని, హిందువులక రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందు సంఘములు, బంధువులు పాల్గొన్నారు.

# ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూడాలి

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త:*



మండలంలోని ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మండల పివైఎల్, పిఓడబ్ల్యూ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో నాయకులు వాసం బుచ్చిరాజు, జి ప్రభాకర్‌లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు విష జ్వరాలతో అల్లాడిపోతున్నారని అన్నారు. విష జ్వరాల బారిన ఏజెన్సీ ప్రజలు పడకుండా గ్రామాల్లో క్లోరినేషన్, శానిటేషన్, ఐఆర్ఎస్, ర్యాపిడ్ పరీక్షలు మరియు దోమ తెరలు పంపిణీ చేయాలని అన్నారు. అనంతరం మండల అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాడిస లక్ష్మణరావు, కుంజా అర్జునరావు, కంగాల భూలక్ష్మి, మంగరాజు, భీమరాజు, వెంకటేష్, కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వరలక్ష్మి వ్రతాలు

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త*



శ్రావణ మాస వరలక్ష్మి వ్రతం పురస్కరించుకొని మండల వ్యాప్తంగా మహిళలు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో మహిళలు ఇళ్ళవద్ద భక్తిప్రపక్తులతో వరలక్ష్మి వ్రతాలను ఘనంగా జరుపుకున్నారు. ఇంటివద్ద అమ్మవారిని ఆహ్వానించి పలు రకాల పిండివంటలతో నైవేద్యాలు సమర్పించారు. మండల కేంద్రం అశ్వారావుపేటలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో, శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో, విఘ్నేశ్వర ఆలయంలో, గ్రామ దేవత ముత్యాలమ్మ, శ్రీ కనకదుర్గ ఆలయం, కోటమైసమ్మ ఆలయంతో పాటు మండలంలోని వినాయకపురం చిలకలగండి ముత్యాలమ్మ, గుర్రాలచెర్వు కనకదుర్గ ఆలయం, నారాయణపురం కట్టమైసమ్మ ఆలయాల్లో తెల్లవారుఝాము నుండి మహిళలు అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అష్టలక్ష్మి అమ్మవార్లకు మహిళలు కుంకుమ పూజలు, అభిషేకాలు, లలిత సహస్రనామార్చనలు జరిపారు.

# రైతులకు ఊతం లేదు మాటల్లో జీవం లేదు

## రైతులు, వైరా ప్రజలను నిరాశపరిచిన ముఖ్యమంత్రి సభ
## తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

*వైరా, ఆగస్ట్16,ప్రభాతవార్త:*

వైరా నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సాగుకు జీవం రైతుకు ఊతం సభ రైతులను, వైరా ప్రజలను నిరాశపరిచింది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శుక్రవారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ 2026 ఆగస్ట్15 నాటికి పూర్తి చేస్తామని హామీ తప్ప ఏ ఇతర అంశాలపై స్పష్టత లేదని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్‌కు ఈ బడ్జెట్‌లో కేటాయించిన రూ.687కోట్లు నిధులు మిగిలిన భూసేకరణ పరిహారం చెల్లింపులు కూడా సరిపడవు అని ముఖ్యమంత్రి హామీ ప్రకారం రెండు సంవత్సరాల్లో ప్రాజెక్ట్ సంపూర్ణంగా పూర్తికావాలంటే అవసరమైన రూ.8వేల కోట్లు గ్రీన్ చానల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయాల్సి అవసరం ఉందని అనాననరు. సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాల్వ, నాగార్జునసాగర్ ఎడమ కాల్వ లింక్ కెనాల్ రాజీవ్ సాగర్‌కు భూములు ఇచ్చిన రైతులకు కనీసం పరిహారం కూడా ముఖ్యమంత్రి ప్రకటించలేదని రాంబాబు అన్నారు. భూ పరిహారం ఎకరాకు రూ.50లక్షలు అందించాలని కోరారు. రైతు రుణమాఫీ మూడు విడతల్లో 2237848 మంది రైతులకు రూ.17933కోట్లు విడుదల చేసింది. మిగిలిన రైతులకు నాల్గో విడత ఎప్పుడు అనేది ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు స్పష్టత ఇవ్వకుండా రైతన్నలకు రుణ విముక్తి అంటూ దాటవేత ధోరణి ప్రదర్శించారు. ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటించిన 32.50లక్షల మంది రైతులకు రూ.31వేల కోట్లు రుణమాఫీ ఎప్పుడు పూర్తి చేస్తారో అని రైతులు సభ నుంచి నిరాశతో వెనుదిరిగారు. ముఖ్యమంత్రి చేతులు మీదుగా రుణమాఫీ చెక్కులు అందిస్తామని రైతులను పిలిచి చెక్కులు ఇవ్వలేదని అన్నారు. రేషన్‌కార్డులు లేని 6లక్షల మంది రైతులు కుటుంబ నిర్ధారణ పూర్తి చేసి రుణమాఫీ నిధులు విడుదల గడువు ప్రకటించాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రూపాయలు మించి అప్పు ఉన్న రైతులను ముందస్తుగా చెల్లింపు చేయాలంటే వ్యవసాయ సీజన్‌లో రైతులు డబ్బులు ఎక్కడ తీసుకొచ్చే పరిస్థితి లేదని రైతు అప్పు ఎంత ఉన్న ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రూపాయలు రైతు అకౌంటుకు జమ చేయాలని డిమాండ్ చేశారు. సాగుకు జీవం రైతుకు ఊతం సభలో ముఖ్యమంత్రి ప్రసంగం మధ్యలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జోక్యం చేసుకొని రైతు భరోసా, పంటల భీమాపై వివరించాలని కోరారు. అయినా స్పందించలేదు. వ్యవసాయంలో 40% సాగుదారులుగా ఉన్న కౌలు రైతుల జీవంకు ఊతం లేని సభగా వైరా సభ రోజునే ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం పాపడపల్లిలో ఆదర్శ రైతు ఇనపాల మాధవరావు ఆత్మహత్య జరిగింది అని రైతుకు ఊతం రావాలంటే రుణమాఫీ సంపూర్ణంగా చేయడం, రైతు భరోసాతో పాటు పంటల భీమా పధకం, అమలుతో పాటు రాష్ట్రంలో సమగ్ర వ్యవసాయ విధానం రూపొందించాలి అని కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు నిర్ణయం చేసేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి వైరా నియోజకవర్గ కేంద్రంలో సభ సందర్భంగా వైరా అభివృద్ధికి ప్రత్యేక నిధులు ప్రకటిస్తారని వైరా ప్రజలు ఆశపడి భంగపాటు గురయ్యారని అన్నారు. వైరా నుంచి తల్లాడ వైపు జాతీయ రహదారి రెండు వైపులా డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం,వైరా మున్సిపాలిటీ డంపింగ్‌యార్డ్ లేక పినపాక బ్రిడ్జి క్రింది డంపింగ్ చేయడం, వాసవి కళ్యాణ మండపం రహదారి డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం వైరాఆ బస్టాండ్ ఎదురుగా పాత కూరగాయల మార్కెట్ రోడ్డు నిర్మాణం, వైరా రిజర్వాయర్‌చుట్టూ ట్యాంక్‌బండ్ నిర్మాణం, ప్రభుత్వ డిగ్రీ పాలిటెక్నిక్ కళాశాలలు నిర్మాణం, రింగు రోడ్డులో షాపింగ్ సముదాయం నిర్మాణం, మున్సిపాలిటీ విలీన గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాల్సి ఉన్న స్థానిక శాసనసభ్యులు వేదికపై నుంచి విజ్ఞప్తి చేసిన సానుకూల స్పందన రాలేదు అన్నారు. వైరా సభ రైతులు, ప్రజలను నిరాశపరిచింది అని రాష్ట్ర ప్రభుత్వం వైరా నియోజకవర్గ కేంద్రం అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, చివరి విడత రైతు రుణమాఫీ తుది గడువు ప్రకటించాలని, రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, పైడిపల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# సిఎం సభలో కౌన్సిలర్లకు చేదు అనుభవం

## పాసులు అమ్ముకున్నారని బహిరంగ ఆక్షేపణ ప్రోటోకాల్ ముసలం

వైరా, ఆగస్ట్16,ప్రభాతవార్త:

వైరాలో గురువారం నిర్వహించిన సిఎం బహిరంగ సభకు ప్రోటోకాల్ ముసలం నెలకొంది. ఈ సభకు వైరా మున్సిపాలిటీలోని కౌన్సిలర్లకు స్టేజి పాస్ ఇవ్వకపోవడంతో ప్రస్తుతం వివాదానికి కారణమైంది. తమకు స్టేజిపాసులు ఇవ్వకపోవడం పట్ల అధికార ప్రతిపక్ష కౌన్సిలర్ అందరూ ఏకమై రగిలిపోతున్నారు. ఈ సభకు ప్రోటోకాల్ ఉన్నవారికి స్టేజిపాసులు ఇవ్వకుండా ప్రోటోకాల్ లేనిచోట మోట నాయకులకు పాసులు ఇవ్వడం వారు స్టేజి మీద కూర్చోవడం కార్యకర్తల్లో కాంగ్రేస్ వర్గాలు తీవ్ర చర్చనీయాంశమైంది. వైరా మున్సిపాలిటీ నుంచి కేవలం మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్‌కు మాత్రమే స్టేజిపాసు మంజూరు చేశారు. వైరాలో మొత్తం 20 మంది కౌన్సిలర్లు ఉండగా అందులో 11 మంది కాంగ్రేస్‌లో కొనసాగుతున్నారు. 9మంది కౌన్సిలర్లు ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలో ఉన్నారు. అయితే కాంగ్రేస్ పార్టీ నాయకులు సిఎం సభకు తమ పార్టీ కౌన్సిలర్‌తో పాటు బిఆర్ఎస్ కౌన్సిలర్ కూడా స్టేజి పాసులు మంజూరు చేయలేదు. దీంతో సభ వేదిక వద్దకు వెళ్లిన కొంతమంది కౌన్సిలర్‌కు చేదు అనుభవం ఎదురైంది. వైరా ఎమ్మెల్యే తమకు స్టేజి పాసులు ఇప్పించే విషయాన్ని కనీస పట్టించుకోలేదని కౌన్సిలర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది కాంగ్రేస్ పార్టీ నాయకులు ముఖ్య నాయకులు సభా పాసులను అమ్ముకున్నారని స్టేజి దగ్గర బహిరంగంగానే పలువురు వ్యాఖ్యానించడం విశేషం. ప్రోటోకాల్ లేని వ్యక్తులకు ఎలాంటి గుర్తింపు లేని నాయకులకు ఇటీవలే పార్టీలో హడావుడి చేస్తున్న ఒకచోట నాయకులకు స్టేజి పాస్‌లు ఇవ్వడం ఏమిటని కౌన్సిలర్లు ప్రశిస్తున్నారు. మాజీ ప్రజాప్రతినిధులు గల్లీ కార్యకర్తలు కూడా పాసులు ఇచ్చి ప్రోటోకాల్ లేకుంటే స్టేజి మీద కూర్చోబెట్టారని కౌన్సిలర్లు మండిపండుతున్నారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి సభ విజయవంతం కావడంతో కృతజ్ఞతలు చెప్పేందుకు శాసనసభ్యులు రాందాస్‌నాయక్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వైరా మున్సిపాలిటీ కౌన్సిలర్‌ను ఆహ్వానించారు.



అయితే తాము ఈ సమావేశానికి వచ్చే ప్రసక్తే లేదని కౌన్సిలర్‌లు తేల్చి చెప్పారు. ఒకరిద్దరూ కౌన్సిలర్లు సమావేశానికి హాజరయ్యేందుకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చారు. అయితే మిగిలిన కౌన్సిలర్లు సమావేశాన్ని బహిష్కరించిన విషయాన్ని తెలుసుకొని ఆ కౌన్సిలర్లు కూడా అక్కడి నుండి వెళ్లిపోయారు. ప్రస్తుతం సిఎం సభ స్టేజిపాసులు ప్రోటోకాల్ రగడపై కాంగ్రేస్ పార్టీ ఇరకాటంలో పడింది. కొంతమంది నాయకులు, కార్యకర్తలు పాసులు అమ్ముకున్నారని కౌన్సిలర్ బహిరంగంగా విమర్శలతో పార్టీ నాయకఉలకు తలనొప్పిగా మారింది. ఈ విషయం పార్టీకి ప్రతిబంధకంగా మారే అవకాశం ఉందని ఇప్పటికైనా పార్టీ నాయకులు వివాదం సద్దుమణిగేలా బుజ్జగిస్తున్నారని తెలిసింది. ఏది ఏమైనా వైరాలో సిఎం సభ సక్సెస్ కావడం ఓ పక్క సంతోషమైతే పాసులు అమ్ముకున్నారని నెపం కూడా కాంగ్రేస్ పార్టీ నాయకులు మీద పడటం వారికి ఇబ్బందిగానే మారింది.

# వైరాలో ఓపి సేవలు బంద్

*వైరా, ఆగస్ట్16,ప్రభాతవార్త:*

వైరా లయన్స్ క్లబ్ సభ్యులకు మనవి కలకత్తాలో అభయ అనే వైద్య విద్యార్థినిపై పైశాచిక అత్యాచార హత్య క్రూరత్వాన్ని ఖండిస్తూ ఐఎంఏ ఖమ్మం పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఓపి సేవల బంద్‌లో భాగంగా వైరాలో కూడా ఈ నెల17న ఉదయం 6గంటల నుడి 18 ఉదయం వరకు మద్దతుగా బంద్ చేయబడును.

వైరా డాక్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు క్రాస్ రోడ్డు నుండి ర్యాలీ నిర్వహించబడునని వైద్య విద్యార్థిని జరిగిన దాడికి నిరసనగా ప్రతిఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా వైరా డాక్టర్‌యూనియన్ పిలుపునిచ్చింది.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# పీవీకే 5 గని నూతన మేనేజర్‌కు స్వాగతం పలికిన ఐఎన్‌టీయూసీ నేతలు



*రుద్రంపూర్, ఆగస్టు 16 - ప్రభాతవార్త:*

ఇటీవల కార్పోరేట్ నుంచి పీవీకే 5 గని మేనేజర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్యాంప్రసాద్‌ను ఐఎన్‌టీయూసీ నాయకులు ఘన స్వాగతం పలికారు. పిట్ సెక్రటరీ చిలక రాజయ్య ఆధ్వర్యంలో సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ, క్యాంటీన్, టెంపుల్ కమిటీ నాయకులు అదే విధంగా బ్రాంచ్ కమిటీ నాయకులు కొత్త మేనేజర్‌కు ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ పరిచయ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, చిలక రాజయ్య, సైమన్, గోల్కొండ నవీన్, బాలు, సకినాల సమ్మయ్య, చిరంజీవి, కనకారావు, డేవీడ్, బండి సాయిప్రసాద్, కొమ్ము సాంబయ్య, శివకృష్ణ, వై.శంకర్, బోడా సక్రు, బి.బాలేరు, ఘనశ్యాం, సీతారాం, ఎంఏ సవీర్, వల్లాల సాంబమూర్తి, విజయ్‌కుమార్, మోహన్, నల్లి శ్రీనివాస్, రమేష్, వెంకటేశ్వర్లు, రామస్వామి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ చెస్ పోటీల్లో సత్తాచాటిన నాగసాయిశశాంత్



*చుంచుపల్లి, ఆగస్టు 16 - ప్రభాతవార్త:*

మండలంలోని విద్యానగర్‌కు చెందిన నిడమానూరి నాగసాయిశశాంత్ చెస్ క్రీడల్లో రాణిస్తున్నాడు. జూలై 12 నుంచి 14వ తేదీ వరకు విజయవాడలో జరిగిన అంతర్జాతీయ అండర్ 13 విభాగం చెస్ పోటీల రేటింగ్స్ ఆగస్టు మొదటి వారంలో ప్రకటించారు. ఈ ఫలితాల్లో నిడమానూరి నాగసాయి శశాంత్ 1456 పాయింట్స్ రేటింగ్‌తో తనదైన శైలిలో గేమ్ ప్లాన్‌తో సత్తాచాటారు. స్థానిక నవభారత్ పబ్లిక్ స్కూల్‌లో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. అతడు చదువుతో పాటు చదరంగంలో కూడా రాణిస్తున్నాడు. కోచ్ అన్వర్ వద్ద మెలకువలు నేర్చుకుంటున్నాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎంవీ రెడ్డి, చెస్ కోచ్ అన్వర్, తల్లిదండ్రులు బాలకృష్ణ, నాగలక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొని అభినందించారు.

# నేడు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు బంద్

*కొత్తగూడెం, ఆగస్టు 16 - ప్రభాతవార్త:*

కోల్‌కత్తాలో వైద్య విద్యార్థినిపై పైశాచిక దాడికి నిరసనగా నేషనల్ ఐఎంఏ పిలుపు మేరకు శనివారం ఆస్పత్రులు బంద్ పాటిస్తున్నట్లు జిల్లా ఐఎంఏ ప్రతినిధులు తెలిపారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు అన్ని బంద్ చేయనున్నామన్నారు. ఈ మేరకు రాష్ట్ర ఐఎంఏ పిలుపు ఇచ్చిందని, వైద్యులు, వైద్య సిబ్బంది అందరూ ఈ బంద్‌లో పాల్గొని సహకరించాలని అధ్యక్షుడు డాక్టర్ అరకల భాస్కర్‌తో పాటు డాక్టర్ రాజశేఖర్ అయ్యప్ప, డాక్టర్ ప్రవీణ్‌లు కోరారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# సి.ఎం.సభ విజయవంతం పట్ల హర్షంన



**కల్లూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారంతో పేరువంచ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కీసర మోహన్‌రెడ్డి అన్నారు. తన గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గురువారం వైరాలో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభ జయప్రదం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారంగా పేరువంచ గ్రామం నుండి 700 మందిని సభకు తీసుకుని వచ్చామని, కార్యకర్తలు విశేషనమైన కృషిచేశారని ప్రత్యేకంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభకు ప్రజలు, రైతులు, మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని, వారికి పలు వాహనాల ద్వారా సభకు తీసుకురావడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే గెలిచిన మొదటి నెలలోనే రూ. 35 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా రిటైర్మెంట్ అయిన తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. మొదటి నుంచి వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విధేయుడిగా, అభిమానిగా ఉన్నానన్నారు. ముఖ్యమంత్రి ఋణమాఫి చేయడంతో రైతులందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. మంత్రి తుమ్మల సీతారాం ప్రాజెక్టును పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం ద్వారా ఆయన కల నెరవేరిందని అన్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని, సీసీ రోడ్లు కావాలని, మోటార్లు వేసి ఫెయిల్ కావడంతో అవి సక్రమంగా పనిచేయడం లేదని, సమస్య పరిష్కారం దిశగా అధికారులతో కలిసి ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు. వీధిలైట్లు చాలా చోట్ల డైరెక్ట్ కావడంతో పగలు కూడా లైట్ వెలుగుతున్నాయని, విద్యుత్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం చూసే విధంగా కృషిచేస్తామన్నారు. హై స్కూల్‌కి వెళ్ళే రోడ్డు దారుణంగా ఉందని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళి రోడ్లు వేయించే విధంగా పనిచేస్తామని తెలిపారు. ప్రజలు రోగాన బారిన పడకుండా బ్లీచింగ్ చల్లడం దోమల మందు కొట్టించామన్నారు. ఈ కార్యక్రమంలో పప్పుల లక్ష్మీనారాయణ, కీసర నిర్మల, పరిమి భరత్, పప్పుల లక్ష్మీనారాయణ, సొసైటి డైరెక్టర్ జానబోయిన గోపాలరావు, కోసూరి పుల్లయ్య, ముళ్ళపాటి నాగేశ్వరరావు, మరకాల రత్నాకర్, ఉబ్బన అశోక్, గాదె కిరణ్, కోట బన్ని, కె. మురళీకృష్ణ, వెంకటాచారి, పాశం శ్రీను, కొండపల్లి కిషోర్, సన్నీ తదితరులున్నారు.

## తన సహచరి తను నుండి దూరమైనప్పుడు నేను కూడా అదే చేద్దామనుకున్నా

## - జక్కంపూడి కుటుంబం పరామర్శలో భావోద్వేగానికి లోనైన ఎంపి రామసహాయం



**తల్లాడ, ఆగస్టు 16, ప్రభాతవార్త**

తన సహచరి తన నుండి దూరమైనప్పుడు నేను కూడా అదే చేద్దామనుకున్నా అని ఖమ్మం ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. శుక్రవారం బిల్లుపాడు గ్రామంలో ఇటీవల మృతిచెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, ప్రేమలత ల చిత్రపటాలకు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్‌బాబుతో కలిసి నివాళులర్పించిన అనంతరం ఎంపి జక్కంపూడి కుమారులు కిషోర్, రాము, సోదరుడు చంద్రశేఖర్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా కిషోర్ తల్లిదండ్రుల యొక్క విశిష్ఠతను ఎంపికి వివరిస్తూ తన తండ్రి సుదీర్ఘకాలం



పాటు రాజకీయాలకతీతంగా మండలాభివృద్ధికి పాటుపడ్డారని, తన తల్లి కూడా రెండు సార్లు గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా పనిచేశారని, తన సోదరుడు అమెరికాలో ఉంటున్నారని గుర్తు చేస్తూ తండ్రి మరణాన్ని జీర్ణించుకోలేక తల్లి మృతిచెందిన తీరును వివరిస్తుండగా రామసహాయం కూడా ఒక్కసారే భావోద్వేగానికి గురయ్యారు. వేల కోట్ల రూపాయలు ఆస్తులున్నా కుమారులు విదేశాల్లో ఉంటే జీవితభాగస్వామి దూరమైనప్పుడు పడ్డ ఇబ్బందులను తాను అనుభవించానని అందులో నిత్యం రాజకీయాల్లో ఉండే వారి పరిస్థితి దీనికి భిన్నంగా ఉంటుందని వాపోయారు. జీవితంలో మంచి తోడు లేకపోతే ఏం జరుగుతుందో తనకు బాగా తెలుసునని జక్కంపూడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి వెంకటేశ్వర్లు, దుండేటి వీరారెడ్డి, తుమ్మలపల్లి రమేష్, తూము వెంకట నారాయణ, నారపోగు వెంకట్, ఎర్రి నరసింహారావు, రాయల రాము, సామినేని రామప్పారావు, దిరిశాల సత్యనారాయణ, వేమిశెట్టి నాగన్న, రఘుపతిరెడ్డి, కృష్ణయ్య, దుండేటి కేశవరెడ్డి, రేగళ్ళ రామారావు, షేక్ యాకుబ్‌పాషా పాల్గొన్నారు.

## ఎంపి రఘురామిరెడ్డిని సన్మానించిన ప్రెస్ క్లబ్



**సత్తుపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త:**

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి గెలిచిన తరువాత తొలిసారిగా నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లికి శుక్రవారం తొలి సారిగా వచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖమ్మం ఎంపి రామ సహాయం రఘు రామిరెడ్డిని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్, రాష్ట్ర నీటిపారుదల సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబుల సమక్షంలో

సత్తుపల్లి ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజె (ఐజేయు) అనుబంధ అధ్యక్ష, కార్యదర్శులు బివి.రామారావు చక్రపు త్రిమూర్తులు, కోశాధికారి గురవయ్య, జాయింట్ సెక్రటరీ ఐ. శ్రీనివాసరావులు మర్యాధ పూర్వ కంగా కలిసి ఎంపిని శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షులు సతీష్ కుమార్, శ్రీకాంత్, అశోక్, ప్రెస్ క్లబ్ బాధ్యులు తదితరులు కలిసి సన్మానించిన వారిలో ఉన్నారు.

## ఎమ్మెల్యేని సన్మానించిన వరంగల్ ఆర్‌జేడి



**సత్తుపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త:**

సత్తుపల్లి శాసన సభ్యురాలు డా. మట్టా రాఘమయి దయానంద్‌ను వరంగల్ స్త్రీ,శిశు సంక్షేమశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ బి. ఝాన్సీ లక్ష్మీభాయి శుక్రవారం ఆమె క్యాంపు కార్యాలంయలో కలిసి సాధర పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. గతంలో కల్లూరు ప్రాజెక్టు అధికారిగా ఝాన్సీ లక్ష్మీభాయి పనిచేసినప్పుడు రాఘమయి ప్రభుత్వ వైద్యురాలు పని చేసిన సమయంలో పరిచయాలు ఉండటంతో వారిద్దరు కొద్ది సేపు ముచ్చటించారు. ఆమెను కలిసి సన్మానించిన వారిలో సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎన్. కనకదుర్గ, సూపర్ వైజర్లు గంగాజలం, సుజాత కలిసిన వారిలో ఉన్నారు.

## నగేష్‌ను పరామర్శించిన ఎంపి, ఎమ్మెల్యే



**కల్లూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

సత్తుపల్లి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి చేయించుకుంటున్న పాపబత్తిని నగేష్‌ను ఖమ్మం జిల్లా ఎంపి రామసహాయం రామిరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు తదితరులు పరామర్శించి, వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, తురాబ్ అలీ, మధుకర్‌రెడ్డి, మట్టా రామకృష్ణ, బానోతు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉంటేనే వ్యాధుల నియంత్రణ సాధ్యం



**పెనుబల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త**

అప్రమత్తంగా ఉంటేనే వ్యాధుల నియంత్రణ సాధ్యం అవుతుందని జన విజ్ఞాన వేదిక ప్రతినిధి, రచయిత యం. రాంప్రదీప్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని వియం. బంజర్‌లోని లక్ష్య టాలెంట్ స్కూల్‌లో జెవివి ఆధ్వర్యంలో జరిగిన సీజనల్ వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వివిధ రకాల వ్యాధుల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. జంక్ ఫుడ్ దూరంగా ఉంటూ, పరిసర ప్రాంతాలని పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధుల నియంత్రణ సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. అనంతరం సీజనల్ వ్యాధులపై ముద్రించిన కర పత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేవివి ప్రతినిధి సీహెచ్. నరసింహారావు, పాఠశాల ప్రిన్సిపాల్ పి. ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో ఉచిత వైద్య శిబిరం



**తల్లాడ, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో శుక్రవారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పల్లె వైద్యుడితో పాటు సీహెచ్‌ఓ జి. భాస్కర్, సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేశారు. మండలంలోని రెండు మూడు గ్రామాల్లో చికెన్ గున్యా వ్యాధులతో పాటు జ్వరాలు ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.

# వీధి కుక్కల స్వైరవిహారం - గాయాల పాలవుతున్న ప్రజలు

**-వాహనదారుల పై దాడులు చేస్తున్న వీధి శునకాలు**
**-వీధుల లోకి రావాలంటేనే భయాందోళనలో పిల్లలు, పెద్దలు**
**-చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్న ప్రజలు**

*నేలకొండపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త:*

గ్రామాలలో వీధి కుక్కలు, పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా గ్రామ వీధులలో విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. చిన్న పిల్లలు, ఒంటరిగా వెళ్తున్న, వాహనాల పై వస్తున్న వారి పైన దాడులు చేస్తున్నాయి. ఈ కుక్కల బెడదతో ఉదయం వేళ్ళల్లో మార్నింగ్ వాకింగ్‌కు వెళ్ళే వారు సైతం తీవ్రంగా భయాంధోళన చెందుతున్నారు. వీధి కుక్కలు, పిచ్చికుక్కల దాడులలో ప్రజలు తీవ్రంగా గాయపడుతున్న సంఘటనలుకోక్కొలలుగా ఉన్నాయి. వీధుల వెంట దర్జాగా తిరుగుతున్న ఈ కుక్కలను నివారించేందుకు గ్రామ పంచాయతీల స్పెషలాఫీసర్‌లు, కార్యదర్శులు చొరవ చూపడం లేదు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ పాలకవర్గాలు కూడా లేకపోవడంతో గ్రామాలలో నెలకొన్న కుక్కల బెడదను నివారించే వారే కరువైనారు.



నేలకొండపల్లి మండలంలో గత మూడు నెలల కాలంలో వీధి కుక్కల దాడులలో 397 మంది తీవ్రంగా గాయపడి వైద్యం కోసం ప్రభుత్వ హస్పిటల్ పాలైయ్యారు. మండల కేంద్రమైన నేలకొండపల్లితో పాటు బోదులబండ, చెన్నారం, రాజేశ్వరపురం, ముజ్జుగూడెం, చెరువుమాధారం, పైనంపల్లి తదితర గ్రామాలలో వీధి కుక్కలు చెలరేగి పోతున్నాయి. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఈ వీధీ కుక్కల బెడద ఉంది. వందల సంఖ్యలో పిచ్చి కుక్కలు యధేశ్చగా తిరుగుతున్నాయి. బైక్ పై వెళ్తున్న వారిని కుక్కలు వెంబడించి మరీ కరుస్తున్నాయి. కుక్కలు వెంట పడుతుండటంతో వేగంగా బైక్ పై వెళ్తున్న వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రజల పైననే కా కుండా అనేక గ్రామాలలో గొర్రెల పై దాడులు చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. దీని వలన గొర్రెల కాపరులు నష్టపోతున్నారు. రాత్రి సమయాలలో వాహనదారుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ప్రధాన రహదారుల పై కుక్కలు గుంపులు,



గుంపులుగా తిరుగుతూ ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. కుక్కల బెడద నుంచి తమను రక్షించాలని వివిద గ్రామాల ప్రజలు జిల్లా ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

**-ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

-డాక్టర్ కే.రాజేష్, మెడికల్ ఆఫీసర్, సిహెచ్‌సి, నేలకొండపల్లి

వీధి, పిచ్చి కుక్కల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కే.రాజేష్ వెల్లడించారు. పిచ్చిదైనా, మంచిదైనా కుక్క కరిచిన 24 గంటల లోపు యాంటీ రేబిస్ టీకా వేయించుకోవాలన్నారు. కుక్క కరిస్తే పసుపు, కారం, మట్టి లాంటివి గాయం పైన పెట్టవద్దన్నారు. కుక్క గాయపర్చిన ప్రదేశం చుట్టూ సొల్లు వైరస్‌ను సబ్బు పెట్టి శుభ్రం చేయాలన్నారు. కుక్క కర్చిన బాధితులు వెంటనే ప్రభుత్వ హస్పిటల్‌కు వచ్చి వైద్యం చేయించుకోవాలని ఆయన చెప్పారు. కుక్క కాటుకు నయమయ్యేందుకు ప్రభుత్వ హస్పిటల్‌లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని ఆయన చెప్పారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## 10వ రోజుకు చేరిన దివ్యాంగుల నిరసన దీక్షలు

*నేలకొండపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త:*

దివ్యాంగుల ఆత్మ గౌరవంను కించపర్చే విధంగా అనుచిత వ్యాఖ్యానాలు చేసిన ఐఏఎస్ అధికారిణి స్మితసబర్వాల్ వెంటనే దివ్యాంగులకు క్షమాపణలు చెప్పాలని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి (టిడిజేఏసి) ఆధ్వర్యంలో దివ్యాంగులు నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు చేపట్టిన నిరసన దీక్షలు శుక్రవారం నాటికి 10వ రోజుకు చేరాయి. దివ్యాంగుల రిజర్వేషన్‌ల పై అనుచిత వ్యాఖ్యానాలు చేసిన స్మితసబర్వాల్ పై కఠిన చర్యలు చేపట్టాలని, దివ్యాంగుల హక్కుల చట్టంను అన్ని పోలీసు స్టేషన్‌లలో అమలు చేసే విధంగా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టాలని దివ్యాంగులు నినాధాలు చేస్తూ డిమాండ్ చేసారు. ఈ నిరసన దీక్షల శిభిరంను నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదుసందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ నిరసన దీక్షలో దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి గౌరవాధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు పివి చలమయ్య, ఉపాధ్యక్షుడు బాకీ రామకృష్ణ, నాయకులు ఎర్రం రామారావు, గడిపూడి భాస్కరరావు, కొరివి వీరన్న, మురళీధర్, సిహెచ్.శ్రీనివాసరావు, కే.రామకృష్ణ, పొట్టపింజర ఏసు, మేడిద పుల్లయ్య, కారంగుల తిరపమ్మ, బచ్చలకూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో వరలక్ష్మీ వ్రతం

*కామేపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త :*



కామేపల్లిలో వరలక్ష్మీ వ్రతం వేడుకలను శుక్రవారం సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో మహిళలు నిర్వహించారు. శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు శుక్రవారం పూజలు నిర్వహించి వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించారు.సకల సౌభాగ్య ప్రదాయిని అయిన వరలక్ష్మి దేవిని అత్యంత నిష్ఠతో మహిళలు పూజించడం జరిగింది.ఈ సందర్భంగా వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు.పెద్దల ఆశీస్సులను తీసుకున్నారు .వరలక్ష్మి అనుగ్రహం పొందారు.ప్రధాన కార్యక్రమం రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి కేశగాని తిరుపతయ్య గౌడ్ నివాస గృహంలో జరిగింది.వారి సతీమణి కేశగాని కనకలక్ష్మి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజించారు.గత ఏడాది కంటే ఈ ఏడాది వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలను రెట్టింపు దశలో నిర్వహించారు. వివిధ నైవేద్యాలను సమర్పించి... మొక్కులు కూడా చెల్లించుకున్నారు.ఈ పూజా కార్యక్రమంలో గాదె జ్యోతి, మహిళలు పాల్గొన్నారు.మండల వ్యాప్తంగా వరలక్ష్మీ వ్రతం ను పురస్కరించుకుని మహిళలు పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

## ముచ్చర్ల రహదారిపై నాటేస్తూ మహిళల నిరసన



*కామేపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల బీసీ కాలనీ లో ప్రధాన రహదారిపై భారీగా ఏర్పడిన గుంతలు చిన్న పాటి జలాశయాన్ని తలపిస్తుంది.నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే రహదారిపై నెలలు గడుస్తున్నా ఆర్అండ్ బి శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ మరమ్మతు పనులు చేపట్టకపోవడంతో స్థానిక మహిళలు శుక్రవారం నాటేస్తూ నిరసన తెలిపారు.ఇప్పటికైనా అధికారులు సత్వరమే స్పందించి మరమ్మత్తు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బత్తుల శాంతమ్మ, బత్తుల సంధ్య,చింతల నారమ్మ, చల్లా ఉపేంద్ర, మన్నెమ్మ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షులుగా భూక్య రమేష్



*కామేపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త:*

కామేపల్లి క్రాస్ రోడ్ ఆటో యూనియన్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులుగా భూక్య రమేష్ (అభిరామ్),గౌరవ అధ్యక్షులుగా మంద్రు పుల్లయ్యస్వామి, ఉపాధ్యక్షులుగా మంద్రు మురళి, ప్రధాన కార్యదర్శిగా ఎస్ డి పాషా, సహాయ కార్యదర్శిగా ఎన్నమాల ముత్తయ్యలు ఎన్నికయ్యారు.ఆటో డ్రైవర్లు సమావేశమై ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు.ఆటో డ్రైవర్లు సమావేశమై ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు.ఆటో యూనియన్ అభివృద్ధికి,ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని గౌరవ అధ్యక్షులు పుల్లయ్య స్వామి, అధ్యక్షులు రమేష్ స్పష్టం చేశారు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.కాగా నూతన కార్యవర్గాన్ని ఆటో డ్రైవర్లు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రహదారిపై నిలిచిన వర్షపు నీరుతొలగింపు

*కామేపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త:*



ముచ్చర్ల ఏన్కూర్ ప్రధాన రహదారి మార్గమధ్యలోని ముచ్చర్ల బీసీ కాలనీ సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డు దెబ్బతిని రహదారిపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో కొద్దిపాటి చెరువుని తలపిస్తున్నాయి. అయినా ఆర్ అండ్ బి అధికారులు స్పందించకపోవడంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో కాలనీ మహిళలు గుంతలలో వరి నాట్లు వేసి శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు.దీంతో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తూము వెంకటేశ్వర్లు, వరికొల్లు రామకృష్ణ స్పందించారు.సొంత ఖర్చులతో రహదారిపై నిలిచిన వర్షపు నీటిని జేసీబీతో కాల్వలు తీసి నీటిని తొలగించి మరం తొలకాలు చేపట్టి గుంతలను పూడ్చారు.దీంతో సమస్యను పరిష్కరించినందుకుగాను గ్రామస్తులు, వాహనదారులు బీఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతోత్సవాలు

*ముదిగొండ ఆగస్టు 16, ప్రభాతవార్త:*



బాణాపురం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతోత్సవాలలో భాగంగా మరికంటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన 374 జయంతిని పురస్కరించుకొని కల్లుగీత కార్మికులు ఘనంగా నివాళి అర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి అంజయ్య మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం నిరంతర పోరాట ఫలితంగా ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై పడి మరణించిన వారి కి రు.25 వేలు గాయపడ్డ వారికి రు.15 వేలు సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ నెల 18న జరిగే పాపన్న జయంతిని విజయవంతం చేయాలని కోరుతూ బొల్లగాని పుల్లయ్య జన్మదిన వేడుకలో పాల్గొన్నవారు నిర్ణయించారు. ఈ సమావేశంలో నాయకులు పుల్లారావు, వెంకటేశ్వర్లు, వీరబాబు, సురేష్, భాస్కర్, సత్యనారాయణ, సైదులు, సాయికృష్ణ, రాకేష్, మామిడి సత్యనారాయణ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్



*ముదిగొండ ఆగస్టు 16, ప్రభాతవార్త :*

ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఇరువురు బాలికలను చేరదీసి మానవత్వం చాటుకున్న హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ చేయూతనందించారు. ఈ గ్రామానికి చెందిన రామ్ కవిత అనే మహిళ కుటుంబకలహాల నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడింది. ఆమెకు రెండవ తరగతి నిరీక్షత నాలుగవ తరగతి చదువుకుంటున్న జస్విత వారిద్దరూ తల్ల మరణంతో అనాథలుగా మిగిలిపోయారు. ఆరుపదుల వయస్సులో ఉన్న అమ్మమ్మ ఇంతకాలం వారిని సాకుతూ వస్తుంది. ఈమెకి కూడా ఇల్లు గడవడం కష్టంగా ఉండటంతో పాటు, ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పిల్లల్ని పెంచడం కష్టంగా వుంది. దీనిపై స్పందిచిన న్యూలక్ష్మీపురం హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ రు. లక్ష చెక్కును అనాథ పిల్లలకు అందచేశారు. తమను చేరదీసి సాయం అందచేసిన ఈ ఫౌండేషన్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని కుటుంబసభ్యులు, నిరీక్షత, జస్విత కృతఘ్నుతలు తెలిపారు.

# టూరిస్టులను ఆకర్షించేలా గిరిజన మ్యూజియం ఉండాలి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**





**భద్రాచలం, ప్రభాతవార్త :**

వేరే రాష్ట్రాల నుంచి భద్రాచలంకు వచ్చే టూరిస్టులకు ట్రైబల్ కల్చర్‌కు సంబంధించిన పాతతరం కళాకృతులు, వాటి చరిత్ర తెలిసే విధంగా మ్యూజియంలో పొందుపరచాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి, మ్యూజియంలోని పాత తరానికి సంబంధించిన కళాకృతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. శ్రీసీతారామచంద్రస్వామి కొలువై ఉన్న భద్రాచలానికి ఇతర రాష్ట్రాల నుంచి భక్తులతో పాటు, పాపికొండలు తిలకించడానికి టూరిస్టులు అధికంగా వస్తారని, తప్పనిసరిగా ట్రైబల్ మ్యూజియంను సందర్శించే విధంగా సూచిక బోర్డులు ఏర్పాట్లు చేయాలని అన్నారు. మ్యూజియంను టూరిస్ట్ స్పాట్‌గా చేయాలంటే మ్యూజియంను ఇంకా అభివృద్ధి చేయాలని, అలాగే ఆదివాసీ గిరిజన గ్రామాలలో పాతతరం సంతతికి చెందిన ఇండ్లు, గిరిజన కుటుంబాలు, గొడ్డు గోదా పాతకాలం అరకలు, బుట్టలు వారు ధరించే నగలు అన్నీ ఉండే విధంగా ఏర్పాటు చేసుకుని, గిరిజన మ్యూజియం సందర్శనకు వచ్చిన వారికి ఆ పల్లెటూరులో ట్రైబల్ కల్చర్, ఆదివాసీ వంటకాలు పాతతరం వస్తువులు బస చేయడానికి పూరి గుడిసెలు ఉండే విధంగా చూసుకుంటే వచ్చిన టూరిస్టులు అక్కడ బస చేసి వారు అనుభూతి చెంది ఆనందిస్తారని, అక్కడి గిరిజనుల జీవన విధానాలు టూరిస్టులకు తెలియజేసే విధంగా చూడాలని అన్నారు. త్వరలో ఈ మ్యూజియంను టూరిస్టు స్పాట్‌గా తయారు చేయడానికి ప్రయత్నాలు ప్రారంభిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆర్సై నరసిం హారావు, ట్రైబల్ మ్యూజియం ఇం చార్జ వీర స్వామి, చలపతి, సిబ్బంది పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్యసేవలో ప్రముఖులు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి కే.శరత్, రాజస్థాన్ రాష్ట్ర ప్రధాన న్యాయస్థాన న్యాయమూర్తి మునూరి లక్ష్మణ్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాంనాయక్‌లు విరివిగా దర్శించుకున్నారు. వీరికి స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్‌రావు, దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## విద్యార్థులకు సమయానుకూలంగా పౌష్టికాహారం అందించాలి

**-వారి ఆరోగ్యం, ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**-ఎప్పటికప్పుడు సౌకర్యాలను అధికారులు పరిశీలించాలి**

**-కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర గిరిజన సంక్షేమ స్పెషల్ సెక్రటరి శరత్**

**భద్రాచలం, ప్రభాతవార్త ::**



తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల కళాశాల, పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు తప్పనిసరిగా మెనూ ప్రకారం నమయానుకూలంగా పౌష్టికరమైన ఆహారం అందించి ప్రతి రోజు స్టడీ అవర్స్ ఏర్పాటు చేసి, టీచర్స్ తప్పనిసరిగా ఉండేలా సంబంధిత డీడీ ట్రైబల్ వెల్ఫేర్, డీటీడీవోలు, ఆర్‌సీవో గురుకులం అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ స్పెషల్ సెక్రటరి శరత్ అన్నారు. శుక్రవారం హైద్రాబాద్ నుంచి ఎస్సీ గురుకులం సెక్రటరి అలుగువర్షిని, ఎస్టీ గురుకులం సెక్రటరి సీతామాలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి, విద్యాశాఖ డీడీ చందనతో కలిసి తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతున్న పాఠశాలల నిర్వహణ తీరుపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పాఠశాలల్లో, వసతి గృహాలలో పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని, మెనూ తప్పనిసరిగా పాటించాలని అన్నారు. వర్షాకాలం నడుస్తున్నందున పాఠశాలల ముందు కానీ, పాఠశాల పైన కానీ నీరు నిల్వ లేకుండా చూడాలని, డ్రెయిన్ వాటర్ ఉంటే వెంటనే తొలగించాలని, ప్రతి పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థుల కొరకు నియమించిన ఏఎన్‌ఎం సేవలు తప్పనిరిగా ఉపయోగించుకోవాలని, విద్యార్థిని, విద్యార్థులకు వైరల్ ఫీవర్ లేదా ఇతర సీజనల్ వ్యాధులు వస్తే వెంటనే స్పందించి దగ్గరలో ఉన్న పీహెచ్‌సీకు తీసుకెళ్ళి చికిత్సలు చేయించాలని, వ్యాధులు గనుక సీరియస్ అయితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళి ఆ విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించాలన్నారు. ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పరిశీలించాలని అన్నారు. అనంతరం ఐటిడిఏ పీవో బీ.రాహుల్ మాట్లాడుతూ .. ఇప్పటివరకు మారుమూల ప్రాంత ఇన్స్టిట్యూషన్‌లలో వైద్యశాఖ సిబ్బంది సహకారంతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామని, మిగిలి ఉన్న ఇన్స్టిట్యూషన్‌లో తప్పనిసరిగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని, అన్ని ఇన్స్టిట్యూషన్‌లలోని కుక్ కామాటీలకు కొత్త కొత్త వంటకాలు ఎలా తయారు చేయాలో వాటికి సంబంధించిన శిక్షణ ఇవ్వడం జరిగిందని, విద్యార్థిని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత హెచ్‌ఎం వార్డెన్‌లు, ఉపాధ్యాయులు బాధ్యత వహించేలా ఆదేశాలు జారీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్సీవో గురుకులం నాగార్జునరావు, ఏటీడీవో అశోక్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి సీఅండ్ఎండీ ఎన్.బలరాం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 16 :**

సింగరేణి సంస్థ సీఅండ్ఎండీ ఎన్.బలరాం శుక్రవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా బంగ్లాస్ ఏరియా ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పీకేఓసీ కొత్త సైట్‌ఆఫీసును సందర్శించి క్యాంటీన్‌ను పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న కార్మికులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. క్యాంటీన్‌లో అల్పాహారంలో పూరీ, లంచ్‌లో పెరుగన్నం కావాలని కార్మికులు కోరడంతో వెంటనే ఏర్పాటుచేయాలని అధికారులకు సూచించారు. అనంతరం పీవీకాలనీ సింగరేణి హైస్కూల్‌ను సందర్శించి పరిశీలించారు. పదవతరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించినందుకు పాధ్యాయులను అభినందించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి మణుగూరు ఏరియాలో సీబీఎస్‌ఈ సిలబస్‌ను ప్రవేశపెట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఏరియా అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత గురువారం రాత్రి మణుగూరు ఓసీని సందర్శించి బొగ్గు ఉత్పత్తి, రవాణా ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి, ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్వోటూ జీఎం డి.శ్యామ్‌సుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, కొండాపురం ఏజెంట్ టి.వీరభద్రరావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమే ష్, మణుగూరు ఓసీ మేనేజర్ రాజేశ్వరరావు, పీకేఓసీ ప్రాజెక్టు మేనేజర్ రాంబాబు, ఇంజనీరు వీరభద్రుడు, సురేష్, రమేష్, అబ్దుల్‌షబ్బీరుద్దీన్, భాస్కర్‌రావు, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, ఐఎన్‌టీయూసీ వైస్‌ప్రెసిడెంట్ కృష్ణంరాజు, ఏరియా అధికారులుపాల్గొన్నారు.

# ప్రాజెక్టు కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్‌జేడి



**అంగన్‌వాడీ కేంద్రాలు సమర్థవంతంగా నిర్వహించాలి**

**కేంద్రాలకు నాణ్యమైన సరుకులు తీసుకునే బాధ్యత టీచర్లదే**

**రీజియన్ పరిధిలో 20506 కేంద్రాలు**

**ప్రీస్కూల్‌పై టీచర్లకు శిక్షణ పూర్తి**

**ప్రభాతవార్తతో ఆర్‌జేడి ఝూన్సీలక్ష్మీభాయి**

**సత్తుపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త:**

సత్తుపల్లి అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయాన్ని వరంగల్ స్త్రీ, శిశు సంక్షేమశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్‌జేడి) బి. ఝూన్సీ లక్ష్మీభాయి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలంయలోని రికార్డులన్నీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ప్రాజెక్టు అధికారిణి కనకదుర్గ ఆధ్వర్యంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలన్నీ సమర్దవంతంగా నిర్వహించే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ప్రభుత్వం అందిస్తున్నటువంటి వివిధ రకాల పోషక పదార్థాలు తల్లి,పిల్లలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్‌జేడి ఝూన్సీ లక్ష్మీ భాయి కోరారు. అనంతరం ఆర్‌జేడిని ప్రభాతవార్త కలిసి మాట్లాడగా, వరంగల్ రీజియన్ పరిధిలోని 19 జిల్లాలో నాలుగు జోన్లు కాలేశ్వరం, బాసర, భద్రాద్రి కొత్తగూడెం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 20506 కేంద్రాలున్నాయని ఆమె అన్నారు. రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి సీతక్క ఆదేశాల మేరకు ప్రీ స్కూల్ పై టీచర్లందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈ కొత్త సిలబస్‌పై పిల్లల నుండి తల్లిదండ్రుల నుండి మంచి రిప్లయ్ వస్తుందని ఆమె అన్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో పిల్లలకు యూనిఫామ్‌లు, ప్రీ స్కూల్ మెటిరీయల్స్ సప్లయ్ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. శ్యామ్‌మామ్ తక్కువుగా ఉన్న పిల్లలను గుర్తించి వారికి బలవర్ధకమైన పోషక పదార్థాలు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీల పరిధిలో ఉన్న అన్ని కుటుంబాలను రాష్ట్ర వ్యాప్తంగా సర్వే చేయడం జరిగిందని ఆమె అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న గుడ్లు, బియ్యం, పుప్ప, ఆయిల్ తదిర ఏ వస్తువులు అయినా కాంట్రాకర్ అందించినప్పుడు ఆ వస్తువులు నాణ్యమైనవా లేదా అనే బాధ్యత టీచర్లే చూసుకోవాలని అమె సూచించారు. పైన తెలిపిన గుడ్లు, పప్పులు తదితర ఏమైనా నాణ్యత లోపించినవి సరఫరా చేస్తే మూడు రోజుల లోపే తిరిగి రిటన్ చేయాలని ఆర్‌జేడి సూచించారు. కోడి గుడ్లను జోనల్ లెవల్‌లో గోడౌన్స్‌ను ఏర్పాటు చేసి ప్రతి జిల్లాకు ఒక కమిటీనీ కూడా వేయడం జరిగిందని, ఈ కమిటీలో జిల్లా డిడబ్ల్యూవో మరియు డిఎం అండ్‌హెచ్‌వో,వెటర్నరీ డాక్టర్ కమిటిగా ఉండి గుడ్లు నాణ్యతను పరిశీలించి గుడ్లు డిపోకు సప్లయ్ చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఆమె వెంట సీడిపివో కనకదుర్గ, సూపర్ వైజర్లు గంగాజలం, సుజాత తదితరులున్నారు.